వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 22, జనవరి 2025 | 16 పేజీలు



పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేదిశగా కృషిచేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

# ఆపరేషన్ కగార్‌తో.. పరేషాన్

- మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా సాగుతున్న బలగాలు
- ఛత్తీస్‌గఢ్ ఒరిస్సా సరిహద్దులో భారీ ఎన్ కౌంటర్
- 27 మంది మావోయిస్టులు మృతి
- మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యులు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- మావోయిస్టులు లేని ఇండియాగా చూస్తాం : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- భద్రతా బలగాలకు అభినందనలు : ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి..

ములుగు క్రైమ్, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులు పరేషాన్ లో పడ్డారు.వరుస ఎన్ కౌంటర్లతో సతమతం అవుతున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 కల్లా మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించారు.అందుకు అణుగుణంగానే దండకారణ్యంతోపాటు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో నిత్యం విశృత కూబింగ్ జరుగుతుంది.ప్రతిరోజు ఏదో ఓ ప్రాంతంలో ఎదురుకాల్పులు ఎన్ కౌంటర్ల వార్తలు దేశ వ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వ చర్యలు చూస్తుంటే ప్రభుత్వ నిర్ధేశిత సమయంలోపే మావోల రహిత సమాజం చూడవచ్చా అన్న సందేహాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి...చత్తీస్‌గఢ్ ఒరిస్సా సరిహద్దులో భారీ ఎన్ కౌంటర్ చత్తీస్‌గఢ్ ఒరిస్సా సరిహద్దులోని గరియాబంధ్ జిల్లా అటవి ప్రాంతంలో అదివారం సాయంత్రం నుండి మంగళవారం వరకు మూడురోజులుపాటు భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య భీకరపోరు జరిగింది..









2 లో..




# పేదవారికి శాపంగా మారిన ఈ-శ్రమ్ కార్డు



- అడ్రస్ లేని ఇ-శ్రమ్ కార్డు క్లైమ్స్
- ఆందోళన చెందుతున్న బాధితులు
- క్లైమ్స్ విడుదల చేయాలంటూ కేంద్రాన్ని కోరుతున్న బాధితులు

2 లో..



# పసి గుడ్డును చిదిమేశారా?

- ఆ దావకానలో అసలేం జరిగింది...?
- పసర జయ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ ఎవరి పేరు మీద ఉంది...?
- పసర లో బి ఏ ఎం ఎస్ ప్రభుత్వ ఉద్యోగులు ప్రవేట్ హాస్పిటల్, నిర్వహించవచ్చా.? ఆపరేషన్లు చేయవచ్చా.?
- ఆ గైనకాలజిస్ట్ అబార్షన్లకు ఫేమస్ నా...?
- ప్రభుత్వ దావకానాలో చేయలేని పనిని ప్రైవేట్ క్లినిక్ చేయడంలో మతలబేంటి...?
- పసరా లోని ప్రైవేట్ ఆసుపత్రి అబార్షన్లకు అడ్డాగా మారిందా...?
- కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించడంలో జిల్లా ఆరోగ్యశాఖ విఫలం అవుతుందా...?
- డి ఎం హెచ్ ఓ తనిఖీ నిర్వహించి షోకేస్ నోటీసు ఇచ్చాం

గోవిందరావుపేట ప్రభాతవార్త : ములుగు జిల్లా,గోవిందరావుపేట మండలం, పసర గ్రామంలో జయ నర్సింగ్ హోమ్ లో తాడ్వాయి మండలం కాటాపురం గ్రామానికి చెందిన మహిళకు జనవరి 10వ తేదీన మూడు నెలల గర్భిణీ గర్భాన్ని తొలగించి, గర్భనిరోధక ఆపరేషన్ చేసిన సంఘటన ములుగు జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టిస్తుంది.30 వేల రూపాయలు డబ్బులు బాధితుల నుండి ఆస్పత్రి యాజమాన్యం తీసుకున్నట్లు జిల్లావ్యాప్తంగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. 2లో

2 లో..

# ఆపరేషన్ కగార్‌తో పరేషాన్

మొదటిపేజీ తరువాయి

గరియాబంధ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారన్న పక్కా సమాచారం చత్తీస్‌గఢ్ ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన డిఆర్జీ కోబ్రా 207 సిఆర్ పిఎఫ్ స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ మావోయిస్టులే లక్ష్యం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టుల స్థావరాన్ని చుట్టుముట్టి కాల్పులకు దిగారు. దీంతో భద్రతా బలగాలపై మావోలు సైతం కాల్పులు జరిపారు. ఇరువురి మధ్య భీకరపోరు సాగింది. కాగా సోమవారం సాయంత్రానికి ఇద్దరు మాహిళా మావోయిస్టులు మృతిచెందగా ఓ జవాన్ కు గాయాలయ్యాయి. గాయపడిన జవాన్ హుటాహుటిన వైద్యా చికిత్సలకు తరలించారు. ఏకదాటిగా జరుగుతున్న కాల్పులతో మంగళవారం నాటికి మరో పద్దెనిమిది చనిపోయారు. ఇప్పటి వరకు ఇరవై మంది మావోయిస్టులు చనిపోయారని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ ఆపరేషన్ లో వెయ్యి మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. మృతుల్లో ఐదుగురు అగ్రనేత లున్నట్లుల్లో ఐదుగురు అగ్రనేతలు ఉన్నట్లు పోలీసు అధికారులు గుర్తించారు. ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ ఇంచార్జ్ ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి జైరామ్ అలియాస్ చలపతి కేంద్ర కమిటీ సభ్యుడు బాలన్న ( బాలకృష్ణ ) మనోజ్ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గుడ్డుతోపాటు మరో ఇద్దరు అగ్రనేతలు ఉన్నట్లు సమాచారం కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి స్వస్థలం చిత్తూరు జిల్లా కాగా బాలన్నది వరంగల్ జిల్లా ఎన్ కౌంటర్ లో మృతిచెందిన వారి వివరాలు పోలీసులు గుర్తింపు ప్రక్రియ పూర్తి అయితే మరింత సమాచారం తెలుస్తుంది. ఇప్పటి వరకు అగ్రనేతల వివరాలను రాయ్ పూర్ రేంజి డిఐజి అమ్రేష్ వెల్లడించగా ఎన్ కౌంటర్ ఘటనను గరియాబంధ్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఒడిశా రాష్ట్రం నువాపాడ ఎస్పీ రాఘువేంద్ర గుండలా ఒడిషా డిఐజి నక్సల్స్ ఆపరేషన్ అఖిలేశ్వర్ సింగ్ కోబ్రా కమాండెంట్ డిఎస్ కథైట్ పర్యవేక్షిస్తున్నారు. కొనసాగుతున్న ఆపరేషన్ మావోయిస్టు లేని ఇండియా గా సూస్తాం : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా2026 కళ్లా మావోయిస్టులను ఎరివేస్తామని మావోయిస్టులే లేని ఇండియాగా చూస్తారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎక్స్ లో ట్విట్ చేసారు. ఎన్ కౌంటర్ ఘటనపై ఆయన స్పందించారు. మావోలే లక్ష్యంగా నిరంతరం ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు. సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొన్న భద్రతా బలగాలకు అభినందనలు తెలిపారు. పొరు ఉధృతంచత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చత్తీస్‌గఢ్ లో మావోయిస్టుల ఏరివేత ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని డుబుల్ ఇంజన్ సర్కారుతో 2026 లక్షాన్ని పూర్తిచేస్తామని ఆపరేషన్ లో పాల్గొన్న భద్రతా బలగాలను అభినందనలు తెలుపుతూ మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.








# పసి గుడ్డును చిదిమేశారా...?

జిల్లాలోని ప్రవేట్ ఆసుపత్రిలలో అక్రమ అబార్షన్ ల దందా అడ్డు అదుపు లేకుండా సాగుతుంది అనేదానికి ఈ ఘటన నిదర్శనమని పలువురు వైద్య ఆరోగ్యశాఖ అధికారుల తీరును ఎండకడుతున్నారు. చట్ట వ్యతిరేకంగా ప్రైవేట్ హాస్పిటల్స్ లలో లింగ నిర్ధారణ చేస్తున్నారనే అనేక ఆరోపణలు వినబడుతున్నాయి. ప్రవేట్ హాస్పిటల్స్ లో, మెడికల్ మాఫియా కుమ్మక్కై అడ్డగోలుగా అబార్షన్లు చేస్తూ లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారనే బహిరంగ విమర్శలపై అధికారులు స్పందించాలని ప్రజలు అంటున్నారు.

చట్టంలో కొన్ని లొసుగులు ఉపయోగించుకుని అబార్షన్ల దందా చేస్తున్న ఆసుపత్రి నిర్వాహకులకు పెద్దసార్లు వత్తాసు పలుకుతున్నారా, అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 3 నెలల దాటిన గర్భిణీ కి అక్రమంగా అబార్షన్ చేశారని తెలుస్తున్నది. కానీ

ఇదే విషయాన్ని ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడితే 8 వారాల గర్భాన్ని తొలగించామని చెప్పారు, కానీ 8 వారాల గర్భమని నిర్ధారించిన స్కానింగ్ రిపోర్ట్ అడుగితే, పేషెంట్ కు సంబంధించిన కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువెళ్లారని, లేదు అని, పొంతన లేని సమాధానం హాస్పటల్ యజమాన్యం చెప్పారని తెలుస్తోంది. గర్భిణి ని తొలగించే ముందు ఎలాంటి స్కానింగ్ చేయలేదని బాధిత మహిళల కూడా చెప్పినట్టు సమాచారం ఉంది. అక్రమ అబార్షన్లు ములుగు జిల్లాలు ప్రైవేట్ ఆసుపత్రిలో జోరుగా దందా సాగుతున్న..

వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తూ వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అందుకు పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతుందని వినికిడి. పొంతన లేని సమాధానాలు చెబుతూ అక్రమ అబార్షన్లు చేస్తున్న ఆసుపత్రి నిర్వాహకులను కాపాడుతున్న ఆ అధికారి వ్యవహార శైలి పైన విచారణ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

**ములుగు జిల్లా డి ఎం హెచ్ ఓ అధికారిని చరణ వాణి లో వివరణ కోరగా**

ఈనెల 10 వ తేదీన పసర జయ నర్సింగ్ హోమ్ లో గర్భ నిరోధక ఆపరేషన్ చేసిన సంఘటన మా దృష్టికి వచ్చిందని, హాస్పటల్ యాజమాన్యంపై సోకాస్ నోటీసులు జారీ చేశామని, డి ఎం హెచ్ ఓ తెలిపారు.






# పేదవారికి శాపంగా మారిన ఈ-శ్రమ్ కార్డు

**మహబూబాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం పనిచేసే కార్మికులకు ప్రమాదభీమా కింద ఇ-శ్రమ్ కార్డును అందజేయగా కార్మికులందరు ఇ-శ్రమ్‌కార్డును పొందారు. ప్రమాదవశాత్తు తమకు ఏమైనా అయితే తమ కుటుంబానికి ఆసరా అవుతుందని లక్షలమంది కార్మికులు ఇ-శ్రమ్ కార్డును పొందారు. ఆ కార్డే ఇప్పుడు వారికి శాపంగా మారింది. మరణించిన తర్వాత ఎటువంటి ఆర్థిక సహాయం రాకపోవడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయారు. ఈ కార్డు ద్వారా వలస, నిర్మాణ కార్మికులు వారి పని ప్రదేశాల్లో సామాజిక భద్రత, సంక్షేమ ప్రయోజనాలు పొందవచ్చు. ఈ కార్డు ఉన్న కార్మికుడు ప్రమాదంలో మరణించినా, పూర్తిగా అంగవైకల్యం చెందినా బాధితునికి రూ. 2లక్షల భీమా వర్తిస్తుంది. పాక్షిక వైకల్యానికి గురైతే రూ. 1లక్ష భీమా లభిస్తుంది. ఇంత వరకు బాగానే ఉంది. కాని..

**విడుదల కాని క్లైమ్స్:**

గత 2022మార్చి31 ముందు వరకు ఇ-శ్రమ్ కార్డు ఉన్న వారు మరణిస్తే వారికి కేంద్ర ప్రభుత్వం రూ. 2లక్షల క్లైమ్ అందజేశారు. ఆ తర్వాత 2022ఏప్రిల్ నుండి కార్డుదారు మరణించినా అట్టి వరకు ఇంత వరకు క్లైమ్స్ రావడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మిక కటుంబ యజమాని మరణిస్తే కుటుంబ పోషణ కష్టమవుతుందని, ఆదుకుంటుందనుకున్న ఇ-శ్రమ్ కార్డు అడ్రస్ లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ఇ-శ్రమ్ కార్డు పథకం నేడు ఉపయోగంలో లేకుండా పోయిందని పేదవారు మరింత పేదరికంలో మగ్గిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ వారు కార్డు ఉన్న వారు మరణిస్తే వారికి క్లైమ్స్ విడుదల చేసే విధంగా చూడాలని బాధితులు కోరుతున్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి

**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**

అర్హులైన నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు అందించాలని ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. మంగళశారం మాదన్నపేటలో గ్రామ సభ, ప్రజాపాలన కార్యక్రమంలో వినతిపత్రం అందజేసి రాజకీయాలకతీతంగా నిజమైన లబ్ధిదారులు అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకానికి సంబంధం లేకుండా భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షల రూపాయలు ఏమాలకు సరిపోవని ఇల్లు కట్టించే బాధ్యత మొత్తం ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. కనీసం 15 లక్షలకు ఈ మొత్తాన్ని పెంచాలన్నారు. రేషన్ కార్డు లేని వారందరికి వెంటనే మంజూరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా నాయకులు కౌెట్టి సదానందం, అనుముల రమేష్, కౌెట్టి శ్రీనివాస్, గుర్రం రవి, కర్నె సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇటుకబట్టి కార్మికులకు వేతనాలు పెంచాలి

**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**

ఇటుక బట్టి కార్మికులకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులతో మంగళవారం ప్రదర్శన నిర్వహించిన అసిస్టెంట్ లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి అనక వాన అనకా, ఎండ అనకా అనునిత్యం మట్టిని పిసికి మట్టి నీళ్లను తాగుతూ మట్టి మనుషుల వేతనాలను పెంచాలని 2024 డిసెంబర్ 18వ తేదిన ఇటుకబట్టి యాజమానులకు డిమాండ్ నోటీసు ఇచ్చినప్పటికి ఇప్పటి వరకు యాజమాన్యాల వైపు నుంచి ఎలాంటి స్పందన లేదని యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కార్మికులు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని వెయ్యి ఇటుకల తయారీకి రూ.1300 ఇవ్వాలని లక్షల ఇటుకల తయారికి ఐదు వేల రూపాయలు బోనస్‌ను పండుగ మామూలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన వినతిని అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నర్సంపేట ఏరియా అధ్యక్షులు బరిగల కుమార్, నాయకులు గొర్రె ప్రదీప్, పివైఎల్ జిల్లా నాయకులు రంజిత్, ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు భీమగాని మల్లయ్య, రాజు, శైలజ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరు సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జనవరి21 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిని సాధించాలని ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు ఇండ్లు, రైతుభరోసా, ఇంధిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు తదితర పథకాల అమలు కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలో మద్రిగూడెం, బాలాజీతండా, శేరిపురం, పెద్దకిష్టాపురం, కోట్యానాయక్‌తండా, పోచారం పంచాయితీలో ఏర్పాటు చేసిన గ్రామసభలలో భాగంగా ఆయన పోచారం గ్రామసభలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి గ్రామసభలోనే అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ధరఖాస్తుదారుల పేర్లు రానివారు గ్రామసభలకు హాజరయ్యే అధికారులకు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఆందోళన చెందరాదన్నారు. గ్రామసభలలో ప్రజలకు కనీస వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాల న్నారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు తహశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మంగమ్మ, మండల ప్రత్యేక అధికారి హరిప్రసాద్, డిప్యూటి తహశీల్దార్ అజ్మీర సుధాకర్ నాయక్, మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, మండల సొసైటిచైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్వేయర్ నందిలాల్, ఏఈ వసుంధర, సజన్‌స్వరూప్, నరేందర్, పంచాయితీ అధికారులు రమేష్, కిషోర్, కిరణ్, నరసింహరావు, క్రాంతి, వెంకటేష్, ఏఈఓలు కిరణ్, మేఘన, రాజ్యలక్ష్మి, పూజిత, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు, తదితరులున్నారు.

# పిల్లలందరికి పౌష్టిక ఆహారం అందించేలా కృషి చేయాలి

గార్ల, జనవరి21 ప్రభాతవార్త:



అంగన్‌వాడీ కేంద్రాలకు రాష్ట్రప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహారం పిల్లలందరికి అందించేలా కృషి చేయాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలకు మండల పరిధి పోచారం గ్రామపంచాయితీ కార్యాయంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా అంగన్‌వాడి కేంద్రంలోని పరిసరాలను పరిశీలించి, కేంద్రాన్ని, భోజనవసతిని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం పిల్లలకు టై, బెల్టు,లను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, అంగన్‌వాడి సిబ్బంది, తదితరులున్నారు.

# అర్హులనే ఎంపిక చేయాలి

## సంక్షేమ పథకాల అమలులో అక్రమాలకు పాల్పడొద్దు

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ, జనవరి 21 ప్రభాతవార్త :



సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ఎంపిక చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గోరి కొత్తపల్లి మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీకి ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విశారణ చేశారని, అట్టి జాబితాను ఫైనల్ చేయుటకు ప్రజల అభిప్రాయాల సేకరణకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల మధ్య ఎంపిక జరగాలని అన్నారు. గూడు లేని నిరుపేదలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, నాయకులు పత్తి ప్రభాకర్, పున్నం రవి, సుదరబోయిన ఓం ప్రకాష్, పట్టం శంకర్, క్రాంతి, ప్రభాకర్, రమేష్, కుమారస్వామి, చందు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వరం గురుకుల పాఠశాలలు

## ఎం జె పి పాఠశాల జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు

రేగొండ, జనవరి 21 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నడుపుతున్న గురుకులాలలో ప్రవేశాలకై విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని భూపాలపల్లి జిల్లా ఎంజెపి పాఠశాలల కన్వీనర్ ఆలబోజు వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలలో బాలికలకై రేగొండ మండలం లింగాల క్రాస్ రోడ్డు, గణపురం మండలం మైలారంలో రెండు పాఠశాలలు బాలురకై రేగొండ, కాటారం, మొగుళ్ళపల్లి లో మూడు పాఠశాలలు ఉన్నాయని అన్నారు. వీటిలో ఐదవ తరగతికి ప్రతి పాఠశాలకి 80 సీట్ల చొప్పున సీట్లు ఉన్నాయి అని తెలిపారు. వీటికి సంబంధించి ఫిబ్రవరి 1వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 23వ తేదీన ప్రవేశ పరీక్ష అన్ని జిల్లా కేంద్రాలలో ఉంటుందని తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశానికై విద్యార్థులు ప్రస్తుతం నాలుగవ తరగతి చదువుతూ ఎస్సీ ఎస్టీ కులాల విద్యార్థులైతే సెప్టెంబరు ఒకటి 2012 నుండి ఆగస్టు 31 2016 లోపు ఇతర కులాల విద్యార్థులు అయితే సెప్టెంబర్ 1 2014 నుండి ఆగస్టు 31 2016 లోపు పుట్టి ఉండాలి అని అన్నారు. కుల నివాస ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో మీ దగ్గరలోని మీసేవ సెంటర్ కి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గురుకులాలలో ఐదవ తరగతి నుండి డిగ్రీ వరకు ఇంగ్లీష్ మీడియం లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే సైన్స్ ల్యాబ్ డిజిటల్ క్లాస్ రూమ్ ద్వారా విద్యాబోధన ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్ యూనిఫామ్స్ షూస్, కార్పెట్ బెడ్ షీట్ అందిస్తూ నాణ్యమైన రుచికరమైన శాఖ హార మాంసాహారాలతో భోజనం ప్రతి నెల బాలికలకు రూపాయలు175 నుండి 275 మరియు బాలురకు 150 నుండి 200 రూపాయల వరకు కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం అందిస్తుందని దీనిని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

# సిపిఐ శతాబ్ధి ఉత్సవాలను జయప్రదం చేయండి

గార్ల, జనవరి21 ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు (సిపిఐ)పార్టి ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల25న నిర్వహించతలపెట్టిన శతాబ్ధి ఉత్సవాల సభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న కోరారు. మంగళవారం మండల పరిధి రాంపురంగ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామశాఖలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశస్వాతంత్ర్య ఉద్యమాలలో సిపిఐపార్టి అనేక పోరాటాలు చేసి త్యాగాలకు చిరునామాగా మారిందన్నారు. అనంతరం దేశంలో ఏర్పడిన ప్రజావ్యతిరేక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నడిపిస్తు పోరాటాల్లో ముందువరుసలో ఉందన్నారు. శతాబ్ధి ఉత్సవాలలో మొట్టమొదటి సారిగా మహబూబాబాద్ శాసనసభ్యులుగా ఎన్నికైన పార్టి నాయకులు తీగల సత్యనారాయణ విగ్రహావిష్కరణ, సంస్మరణసభ ఉంటుందని అత్యధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి సిరిమర్తి నాగరాజు, నాయకులు గూర్ల నాగేష్, సింగురమేష్, చిరుమర్తి వెంకటనర్సమ్మ, వీరారెడ్డి, తదితరులున్నారు.

# కనీస వేతనాలు అమలు చేయాలి

కురవి,జనవరి21,ప్రభాతవార్త:

ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేలకు పెంచడంతో పాటు తమను రెగ్యులర్ చేయాలని మండల ఆశా వర్కర్లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండలానికి చెందిన ఆశావర్కర్లు పాదయాత్రగా కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు వెళ్లి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనేక ఏండ్లుగా వెట్టిచాకిరి చేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఆశా వర్కర్లు కాలేశ్వరి, నిర్మల, విజయ, జ్యోతి, అరుణ, భద్రకాళి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.




# హనుమాన్ ఆరాధనతోనే అందరికీ సౌభాగ్యం

## హనుమాన్ ఉపాసకులు

## రాములు స్వామీజీ

గణపురం జనవరి 21 ప్రభాత వార్త

హనుమాన్ ఆరాధన ద్వారానే అందరికీ సకల సౌభాగ్యాలు కలుగుతాయని హనుమాన్ ఉపాసకులు గాదెపాక రాములు స్వామీజీ పేర్కొన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని వరంగల్ జిల్లా దుగ్గొండి మండ లంలోని ముద్దునూర్ గ్రామానికి చెందిన రాములు కాలి నడకన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాములు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం కాలినడకన అన్ని దేవాలయాలను సందర్శించడం జరుగుతుందన్నారు ప్రపంచ శాంతి కోసం తాము తెలం గాణ జిల్లాలోని దేవాలయాల్లో 24 గంటల పాటు హనుమాన్ చాలీసా పారాయణం జరుపుతున్నట్లు తెలిపారు. గత 2006లో దేశం సుభిక్షంగా ఉండాలని కోరుతూ 108 హనుమాన్ దేవాలయాల్లో విగ్రహాలకు, చం దనంతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు జరిపి నట్లు ఆయన తెలిపారు. అ లాగే గత ఏడాది జూన్ 12 నుండి జూలై వరకు మోన దీక్ష చేపట్టినట్లు తాను ఖమ్మం, కరీంనగర్, వరం గ ల్ జిల్లాల్లోని హను మాన్ దేవాలయాల్లో ఆరాధనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి నిత్యం భగవత్ ఆరాధన చేసి శాంతి మార్గంలో పయనించాలని ఆయన సూచించారు. కాలినడకన మరోసారి ఖమ్మం బయలుదేరి వెళ్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా అన్నారు.




## గర్భాలయం మూసి భక్తి పాట చిత్రీకరణ

**ఈఓ ను తక్షణమే సస్పెండ్ చెయ్యాలి**

**ఉత్తర తెలంగాణ మాల మహానాడు**

**అధ్యక్షులు పీక కిరణ్ డిమాండ్**

*కాళేశ్వరం, జనవరి 21,ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి గర్భాలయంలో సోమవారం రోజున ప్రైవేట్ పాట గాయని మధు ప్రియ వారి బృందం చిత్రీకరించడంపై భక్తుల నుండి వచ్చిన ఆరోపణలతో ఆలయ ఈఓ మారుతీ సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని పాట చిత్రీకరించినటువంటి వాళ్లపై హిందూ చట్టం ప్రకారం చర్యలు తీసుకొని పాటను నిషేధించాలని కిరణ్ డిమాండ్ చేశారు. గర్భగుడిలో తలుపులు మూసి భక్తుల అభిషేకలను రద్దు చేసి పాట చిత్రీకరించడం చాలా బాధాకరమని ఆలయ ఈవో సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని యెడల ప్రజా, హిందూ సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పీక కిరణ్ హెచ్చరించారు.

## బానోతు అలకనంద రాథోడ్‌కు ఎన్టీఆర్ పురస్కారం

*మల్హర్ రావు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



మండలంలోని అనుసాన్ పల్లి గ్రామానికి చెందిన వర్ధమాన నృత్య కళాకారుని బానోతు అలకానంద రాథోడ్ కు అరుదైన గౌరవం దక్కింది. స్వరమాలిక కల్చరల్ అకాడమీ ఆహ్వానం మేరకు వారి ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం ఎన్టీఆర్ పార్కు లకారం ట్యాంక్ బండ్ ప్రాంగణంలో జరిగిన విశ్వ విఖ్యాత,నట సార్వభౌమ,నటరత్న, పద్మశ్రీ, స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా సంగీత విభావరి కార్యక్రమంలో వర్ధమాన నృత్య కళాకారిని కుమారి బానోత్ అలకనంద రాథోడ్ తనదైన శైలిలో నృత్య ప్రదర్శనలు ఇస్తూ అందరిని ఆకట్టుకుని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువండి ఖమ్మం మున్సిపాలిటీ మేయర్ పూనుకొల్లు నీరజ చేతుల మీదుగా ఎన్టీఆర్ స్మారక పురస్కారాన్ని అందుకున్నారు. భవిష్యత్తులో మరెన్నో వేదికలపై అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇస్తూ జాతీయ,అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని అలకనందను ప్రముఖులు అభినందించారు. స్వరమాలిక కల్చరల్ అకాడమీ అధ్యక్షులు మన్నెపల్లి మల్లికార్జున్,ఆర్గనైజర్ ఇసనపల్లి నగేష్,ముకుంద చారిట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చెరుకూరి రాజి, మరియు సీనియర్ గాయని గాయకులు వి.వి.రెడ్డి,గణపతి, స్వప్న,కీర్తన,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అర్చకుడికి షోకాజ్ నోటీసులు జారీ

*కాళేశ్వరం, జనవరి 21, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రఖ్యాతిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి గర్భాలయంలో సంబంధిత ఆలయ అధికారుల అనుమతి లేకుండా గాయని మధుప్రియ భక్తి పాట చిత్రీకరించిన విషయం విధితమే గర్భాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ అర్చకుడు అత్తిలి రామకృష్ణ కాళేశ్వరం దేవస్థానం నుండి ఎలాంటి అనుమతి లేకుండా గాయని మధుప్రియకు భక్తి పాట చిత్రీకరించడానికి అవకాశం కల్పించడంతో రామకృష్ణకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు ఈవో తెలిపారు గర్భాలయం మూసి వేశారని వస్తున్న వార్తలో నిజం లేదని వారు అన్నారు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులను ఇబ్బంది. అసౌకర్యాలకు. గురి చేయలేదని మారుతి ఒక ప్రకటన తెలిపారు.

## ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలి

**కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య..**

**ఆదర్శ నగర్ కాలనీ లో శ్రమదానం చేసిన మాజీ ఎంపీపీ**

*కాటారం, జనవరి 21, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీలో వేపుగా పెరిగిన తుమ్మ చెట్లను మంగళవారం కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మరియు కాలనీ వాసులు అందరు కలిసి శ్రమదానం చేశారు...ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని, వీటివలన దోమల నివారణ అరికట్టవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమం లో కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, మహేష్, గడ్డం కొమురయ్య యాదవ్, రాంనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు గారు భరోసా

**3 లక్షల ఎల్ ఓ సి అందజేత**

*మల్హర్ రావు, జనవరి 21, ప్రభాతవార్త*



మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన సంగెం సుశీల గత కొద్ది కాలంగా గుండె సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సంగెము సుశీల వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును సంపాదించగా వెంటనే స్పందించిన మంత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మూడు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించడం జరిగింది. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సుశీల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. దీంతో ఆపద కాలంలో ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న పుట్ట మధు

*కాటారం, జనవరి 21, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోనీ ఏవిఎస్ ఏసీ ఫంక్షన్ హాల్ లో ఉప్పు స్నేహ అభిమన్యుల పుత్రుడు రుదిరవన్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌శైలజ దంపతులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదింపజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, టిఆర్ఎస్ కాటారం మండలం ఇన్చార్జి జోడు శ్రీనివాస్, పలిమెల మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, తోట జనార్ధన్, జక్కు శ్రావణ్, చీమల వంశీ, మందల లక్ష్మారెడ్డి, గాలి సడవలితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ.

*భూపాలపల్లి రూరల్, జనవరి21 ప్రభాత వార్త:*

భూపాలపల్లి మండలంలోని ఎస్ఎం కొత్తపెల్లి సోలిపేట తాటి వనంలో జిల్లా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం నూతన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్, సేఫ్టీ కిట్ ట్రేడర్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు గౌడ్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఎక్సైజ్ ఎస్సై షేక్ రబ్బానీ,కల్లుగీత సొసైటీ అధ్యక్షులు రఘుపతి గౌడ్ గీతకార్మిక జిల్లా నాయకులు కోడెపాక సాంబయ్య గౌడ్ తిరుపతి గౌడ్ మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ మండ గోపి గౌడ్ వివిధ గ్రామాల సూసైటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మృతను కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

*కాటారం, జనవరి 21, ప్రభాతావర్త*



కాటారం మండల కేంద్రంలో పులి బొందయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితోపాటు టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, యువజన మండల అధ్యక్షుడు రామిల్ల కిరణ్, మందల లక్ష్మారెడ్డి, గాలి సడువలి, చీమల వంశీ, చాకినాల రాజయ్య, మెడిగడ్డ దుర్గారావు, తుంబర్ల రమణ, బోడ తిరుపతి, మానేం రాజబాపు, చందా శ్రీనివాస్, గడ్డం చిన్న చంద్రయ్య, పొడేటి లింగయ్య, రామిల్ల రాజు, మాచర్ల నారాయణ, గాడిపల్లి రవి, గాడిపల్లి శేఖర్, తదితరులు ఉన్నారు.

## వార్త ఎఫెక్ట్

**తరలివచ్చిన 108 అంబులెన్స్**

*మల్హర్ రావు, జనవరి 21, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి మంగళవారం 108 అంబులెన్స్ సేవలు ప్రారంభమయ్యాయి. సోమవారం వార్త దినపత్రికలో పక్షం రోజులైనా పత్తాలేని 108 కథనానికి స్పందించిన జిల్లా వైద్యశాఖ అధికారులు మంగళవారం 108 అంబులెన్స్ వాహనాన్ని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో అత్యవసర వైద్య సేవ కోసం సిద్ధంగా ఉంచారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది మాట్లాడుతూ మండల ప్రజలు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ఎలాంటి అత్యవసర వైద్య సేవల కొరకైన 108 నెంబర్ కు డయల్ చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతర కథనాలు ప్రచారం చేస్తున్న వార్త దినపత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

**భూపాలపల్లి ఆర్డీవో ఎన్ రవి**

*టేకుమట్ల జనవరి 21 ప్రభాతవార్త*

రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు నిరంతర ప్రక్రియని భూపాలపల్లి ఆర్డీవో ఎన్ రవి అన్నారు. మంగళవారం టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి సాంబశివుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన. ప్రజా పాలన గ్రామసభకు భూపాలపల్లి ఆర్డీవో ఎన్ రవి, టేకుమట్ల మండల ప్రత్యేక అధికారి శైలజ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు జనవరి 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో విచారణ తదుపరి లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తామని అన్నారు. టేకుమట్ల గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కమిటీలు, గ్రామస్తుల సహకారంతో గ్రామసభలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించడం జరిగిందన్నారు. ఎవరు కూడా ఆధర్య పడకూడదు జాబితాలో పేరు రానివారు, అర్హులైన వారు ఉంటే గ్రామ సభలో కానీ, మండల పరిషత్ త్ అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల తాసిల్దార్ కే విజయలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పనస అనిత, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, వ్యవసాయ అధికారులు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెరుమాండ్ల క్రాంతి, దాసరి కుమార్ స్వామి, కొలుగూరి అనిల్, వంగ శిరీష, మచ్చ సుమతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో ప్రతి ఒకరికి సంక్షేమం : మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

**పరకాల జనవరి 21 (ప్రభాత వార్త )**

ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. మంగళవారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన గ్రామ సభ పట్టణంలోని 5,6,7,8,18,19,20 వార్డులకు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడం కొరకు ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తుంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతాయని తెలిపారు. అర్హత ఉండి తొలివిడ ప్రభుత్వ పథకాలు మంజూరు కాకున్నా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గ్రామ సభలో దరఖాస్తు పెట్టుకోవాలని ప్రజలకు తెలిపారు. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎవరైనా కొత్త రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు చేసుకోకుండా ఉంటే ఇప్పుడు ఈ గ్రామసభలో దరఖాస్తు చేసుకోవొచ్చునని సూచించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ సుష్మ మాట్లాడుతూ.. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డుల గురించి వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుష్మ , కౌన్సిలర్లు దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, గొర్రె స్రవంతి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , తహసీల్దార్ వెంకట భాస్కర్ ,ఆర్ ఐ దామోదర్ , మండల వ్యవసాయశాఖ అధికారి శైలజ , మున్సిపల్ ఆర్ ఓ రఘు , మున్సిపల్ ఆర్ ఐ రవి , సతీష్, ఆరోగ్యశాఖ , ఆర్ పి లు, వార్డుఅధికారులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.




# గ్రామ సభల్లో పాల్గొన్న పరకాల ఆర్డిఓ డాక్టర్ కె. నారాయణ.

**శాయంపేట, జనవరి 21, (ప్రభాతవార్త):**

ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా మంగళవారం మండలంలో తహరాపూర్, పెద్దకోడపాక, నేరేడుపల్లి, అప్పయ్య పల్లి,సూర్యనాయక్ తండాలో ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభల్లో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్దిదారుల జాబితాను గ్రామసభల్లో విడుదల చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారుల బృందాలు ప్రజల నుండి సేకరిస్తూ నమోదు చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. అర్హులై ఉండి పేరు రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అర్హులైన వారు గ్రామ పంచాయతీ లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికి పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటామని నారాయణ అన్నారు.ఈ కార్యక్రమలో డి డబ్ల్యు ఓ జయంతి ,తహసిల్దార్ కల్వల సత్యనారాయణ ,ఎంపీడీవో ఫణి చంద్ర, ఏవో గంగా జమున ,ఏపీఓ అనిత ,ఎంపీ ఓ రంజిత్ కుమార్, ఆర్ ఐ రమేష్ ఖన్నా, ఏఈఓ పంచాయతీ కార్యదర్శులు కే.అజయ్ ,తిరుపతి ప్రజలు పాల్గొన్నారు.




# మహిళల శక్తి మహాశక్తిగా ఎదగాలి.

### శ్రీ ఎఫ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ ఢిల్లీ ప్రతినిధి గౌరీ.

**శాయంపేట,జనవరి 21, (ప్రభాతవార్త):**

మహిళలు ఒక శక్తివంతంగా మహాశక్తిగా ఎదగాలని గౌరీ అన్నారు.మండలంలోని కొత్తగట్టు సింగారం, గంగిరేణిగూడెం గ్రామాల్లో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జెండర్ కమిటీ సభ్యులతో శ్రీ ఎఫ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ ఢిల్లీ ప్రతినిధులు గౌరీ, రాహుల్ మంగళవారం ముచ్చటించారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడుతూ మహిళలు పురుషులతో అన్ని రంగాలలో మహిళ శక్తిగా ఎదగాలని మహిళలు ఆర్థిక రంగంలో కుటుంబ పోషణలో, వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వెల్లడించారు.ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం హెచ్ ఎం ప్రాజెక్టు అమల్లో భాగంగా మహిళల్లో సాధికారతను పెంపొందించడం కొరకై వివిధ రంగాలలో చైతన్య కార్యక్రమాలు తోపాటు జీవనోపాదులు పెంపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, జెండర్ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సౌజన్య, పద్మ, మంజుల, సమ్మక్క, మైన ప్రజ్వల్ రైతు సంఘం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్, ప్రాజెక్టు ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ అక్కల రమేష్, పి యు మేనేజర్ గుడిమళ్ల మానసచౌదరి, క్షేత్ర సిబ్బంది భానుమతి, పోతు సునీల్,ఎస్.కె గౌస్ ,దొడ్డపాక రవిచందర్ ,ప్రశాంత్ లు పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**పరకాల జనవరి 21( ప్రభాత వార్త )**

గుడుం బా స్థావరాలపై మంగళవారం ఎక్సైజ్ అధికారులు దాడులు చేశారు. ఎక్సైజ్ సీఐ తాతాజీ వివరాల మేరకు.. పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కామారెడ్డి పల్లి, పోచారం, గట్ల కానిపర్తి గ్రామాల్లో దాడులు నిర్వహించి పరకాల కు చెందిన సాదు సరోజన, గట్ల కానిపర్తి కి చెందిన మోరె మదనమ్మ,ఆకునూరి మమత, బొమ్మ శారద లను అరెస్ట్ చేసి వారివద్ద నుండి 20లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సీఐ తాతాజీ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గుడుంబా తయారు చేసిన లేదా విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నాటు సారాతో ఆరోగ్యాలు చిన్నభిన్నమై అర్ధాంతరంగా అకాల మరణం చెందుతారని వివరించారు. గ్రామాల్లో ఇప్పటికైనా నాటు సారా తయారీ విక్రయాలను నిలిపి వేయాలన్నారు. ఈ దాడుల్లో ఎస్సై సులోచన, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ చారి, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.





# అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలు

### ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

**జనవరి 21 (ప్రభాత వార్త )**

అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలు అందుతాయని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. మంగళవారం మండలంలోని మల్లక్కపేట, హైబోత్ పల్లి, అలియాబాద్, లక్ష్మీపూర్ గ్రామపంచాయతీలో జరిగిన ప్రజా పాలన గ్రామసభల్లో ఎంపీడీఓ పాల్గొన్నారు. ఆయా గ్రామసభలో పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా నిరుపేదలకు లబ్ధిదారులకు మంజూరు చేయడానికి అధికారులు గత నెలకు పైగా సర్వేలు చేయడం జరిగిందన్నారు.ఈ సర్వేలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అర్హులను గుర్తించడం జరుగుతుందని, ఎవరైనా దరఖాస్తులు చేసుకుంటే ఇప్పుడు కూడా దరఖాస్తులు గ్రామసభలో చేసుకోవాలని కోరారు. గ్రామసభలో దరఖాస్తు కౌంటర్ ను ఆర్డిఓ నారాయణ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్.ఐ లు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. చీ




# పరకాల ఏసీపీని కలిసిన గట్లకానిపర్తి అభివృద్ధి కమిటీ.

**శాయంపేట, జనవరి 21, (ప్రభాతవార్త):**

పరకాల ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏసిపి చిర సతీష్ బాబును శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు



ఈ సందర్భంగా కమిటీ ద్వారా చేసిన అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్ట్ రిపోర్టు ఫైల్ రూపంలో సమర్పించి ఏసీపీకి వివరించారు. ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలు, సీసీ కెమెరాలు,గ్రంథాలయం ఏర్పాట్లు, యువత అసాంఘిక కార్యకలాపాల వైపు మళ్లకుండా రాబోయే గణతంత్ర దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడవలసిందిగా కోరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లు,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వెంకటయ్య కు స్వర్ణ కంకణ పురస్కారం

**పరకాల జనవరి 21( ప్రభాత వార్త )**

పరకాల పట్టణానికి చెందిన చిందుయక్ష గాన కళాకారుడు గడ్డం వెంకటయ్య పురస్కారం అందుకున్నాడు. కరీంనగర్ నగరంలో ఆర్యాని సకల కళావేదిక చైర్మన్ డాక్టర్ దూడపాక శ్రీధర్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కళా పురస్కారాలను ప్రకటించారు. ఈ నేపథ్యంలో పరకాల పట్టణానికి చెందిన వెంకటయ్య 30 ఏళ్లగా చిందుయక్షగాన వృత్తిలో రాణిస్తూ వందలాది ప్రదర్శనలు ఇచ్చినందుకు గాను ఆయన ప్రతిభను గుర్తించి ఘనంగా సన్మానించి, జాతీయస్థాయి అవార్డును అందజేశారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నిజమైన అర్హులకు సంక్షేమ ఫలాలను అందజేస్తాం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. మంగళ వారం ములుగు మండలంలోని జీవింతరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ తొ కలసి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరో నాలుగు పథకాలను ఈ నెల 26 నుండి అర్హులకు అందించడానికి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. గ్రామ సభలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు నిజమైన అర్హులను గుర్తించడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామసభల అనంతరం ఎంపిక చేసిన అర్హులపై ఎలాంటి అభ్యంతరాలను అధికారులకు తెలియ జేయాలని, పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరమే సంబంధిత పథకాల అర్హులను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబా లకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగు తుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 202324 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు.ే ఒషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహాలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింప జేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. సంబంధిత అధికారులు నిర్వహిస్తున్న గ్రామ సభలకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కొమురయ్య, ఎంపీ ఓ రహీం పంచాయితి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**.జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్.**



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో 18 కేసుల్లో పట్టుబడ్డ 80 కిలోల 23 గ్రాముల గంజాయి సీజ్ చేయడం జరిగిందని పత్రిక ప్రకటనలో పోలీసులు తెలిపారు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపీఎస్ సమక్షంలో పట్టుకున్న గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో దహ్నన చేయడానికి హనుమకొండ జిల్లా సుబేదారీ లోని కాకతీయ మెడికల్ సర్వీసెస్ సెంటర్ కి పంపించడం జరిగిందని తెలియజేశారు. గంజాయి డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయి దహన కార్యక్రమం నిర్వహించారు. దీనిపై జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లా లోని పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా, పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేశామని తెలిపారు. యువత మాదకద్రవ్యలకు దూరంగా ఉండాలి అని, వాటి బారినపడి ఎవరు కూడా వారి అమూల్యమైన జీవితం అంధకారంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలి అని, మాదకద్రవ్య రహిత తెలంగాణా సమాజం కోసం మన ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంది అని, మాదకద్రవ్య దుర్వినియోగాన్ని నిరోధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ, దీని వలన మన యువతకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరిచి వారి ఉజ్వల భవిష్యత్తును ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ ఒక యాంటి డ్రగ్ వారియర్ గా పని చేయాలనీ, ఎవరైనా మాదక ద్రవ్యాలు ఉపయోగించిన, సరఫరా చేసిన వెంటనే పోలీసుల కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వారికీ సరైన నగదు పరితోషికము ఇవ్వబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసీఆర్బీ డిఎస్పి కిశోర్ కుమార్, సిసిఎస్ సిఐ రమేష్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్, డి సీఆర్బీ ఎస్సై జగదీష్, ములుగు ఎస్సై లక్ష్మారెడ్డి, ఆర్ ఎస్సై సంపత్ రావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రహదారి కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలి

**రహదారి పనులను మరమ్మత్తులపై మంత్రి సీతక్క దృష్టి సారించాలి**

**సిపిఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ**



**వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త:** గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రూ. 44 కోట్లతో వాజేడు మండలం జగన్నాథపురం వై జంక్షన్ నుండి వెంకటాపురం మండలం ఎది ర వరకు చేపట్టిన రోడ్డు పనుల మరమ్మత్తుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ఆర్ అండ్ బి అధికారుల బాధ్యతరాహిత్యం గిరిజనులకు శాపంగా మారిందని సిపిఐ ఎం ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ ఎద్దేవా చేశారు. సోమవారం ఆలుపాక గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకటాపురం భద్రాచలం రాష్ట్రీయ రహదారి మరమ్మత్తులు ప్రారంభించి మూడేళ్లు గడుస్తున్న ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయని విమ ర్శించారు. రోడ్డుపై కారం తొలగించిన కాంట్రాక్టర్ రోడ్డు వేయకపోవడంతో, ఇసుక లారీలో వల్ల రోడ్డుపై విపరీతమైన దుమ్ములేస్తుందన్నారు. ఆ రోడ్డుపై ప్రయా ణించాలంటే గంగా మారిందన్నారు. రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పలుమార్లు జిల్లా కలెక్టర్, ములుగు జిల్లా మంత్రి సీతక్క దృష్టికి సైతం తీసుకువెళ్లిన ఫలితం లేదన్నారు. ఈ రోడ్డుపై 20 కిలోమీటర్లు ప్రయాణించాలంటే గంటల సమయం పడుతుందని, గుంతల రోడ్డుపై వాహనాలు రాకపోకలు ఇబ్బందిగా మారాయి అన్నారు. రోడ్డు సక్రమంగా లేదని భద్రాచలం నుంచి వెంకటాపురం బస్సులను సైతం నడపడానికి టి జే ఎస్ ఆర్ టి సి అధికారులు ఇష్టపడడం లేదన్నారు. గిరిజన గ్రామాల్లో ప్రజలకు ఏదైనా అత్యవసర వైద్యం అవసరమైతే ఈ రోడ్డుపై ఎలా ప్రయాణించాలని. ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గ్రామాల్లో చేపట్టిన రోడ్ల మరమ్మత్తులపై మంత్రి సీతక్క చొరవ చూపాలన్నారు. రోడ్డు పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి. వేరే కాంట్రాక్టర్కు పనులు అప్పజెప్పాలని కోరారు. భద్రాచలం వెంకటాపురం రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ అలసత్వానికి నిరసనగా ఈనెల 24న మండలంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు సిపిఐఎం మండల కార్యదర్శి గ్యానం వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కట్ల నరసింహ చారి పరిశిక రాంబాబు ఇరుప శీను రౌతు నరసింహారావు వీర వేణి సోలం రంగయ్య తోట నాగేశ్వరరావు గొంది రమణయ్య మడకం శివాజీ పండా శీను సుహాసిని తిరుపతమ్మ పోషాలు తదితరులు పాల్గొన్నారు

## ములుగు వార్త

# మానవత్వం చాటుకున్న జిల్లా పౌరసరఫరాల శాఖ డి ఎం రాంపతి

**రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ వారిని తన వాహనం లో ఆసుపత్రి కి తరలింపు**



**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాంపతి మానవత్వం చాటు కున్నారు. ఆదిలాబాద్ కి చెందిన ఇరిగేషన్ డి. ఈ శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం భద్రాచలం లో దైవ దర్శనం చేసుకొని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం బయలుదేరారు. ఈ క్రమంలో తాడ్వాయి పసర మధ్యలో రహదారి పై ఉన్న కోతులను తప్పించబోయి వారి వాహనం చెట్టును దికొట్టింది.ఈ ప్రమాదం లో డి. ఈ శ్రీనివాస్ తో సహా కుటుంబ సభ్యులకు గాయాలు అయ్యాయి. ఈ క్రమంలో ఏటూరునాగారం నుండి ములుగు వెళ్తున్న పౌరసరఫరాల శాఖ ములుగు జిల్లా మేనేజర్ రాంపతి ఈ సంఘటన స్థలం వద్ద ఆగి క్షత గాత్రులను తన వాహనం లో తీసుకొని ములుగు ఆసుపత్రి కి తరలించి మానవత్వం చాటుకున్నారు. అదేవిదంగా అంబులెన్సు కి సమాచారం అందించి మరికొంతమందిని అంబులెన్సు లో ఆసుపత్రి కి చేర్చారు.

# మొదటిరోజు గ్రామ సభల్లో 595 దరఖాస్తులు

**కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చు**

**వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు**



**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తులకు గాను మొదటి రోజు గ్రామ సభల్లో ఆరు గ్రామాలు కలిపి 595 దరఖాస్తులు వచ్చినట్లు వెంకటాపూర్ మండల తాసిల్దార్ గిరిబాబు తెలిపారు. వెంకటాపూర్ మండలంలోని మొదటి రోజు 6 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించగా తాసిల్దార్ ఆయా గ్రామాలలో జరిగిన గ్రామసభలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని, లిస్టులో పేరు రానివారు ఆందోళన చెందవద్దని గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. మండలంలో మంగళవారం అడవి రంగాపూర్ నర్సింగాపూర్ సింగరకొండపల్లి తిమ్మాపూర్ రామంజపూర్ ఎల్లారెడ్డి పల్లె గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు 252, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 119, రైతు భరోసా కు 10, ఇందిరమ్మ ఇండ్లకు 214, దరఖాస్తులు ఆయా గ్రామాల ప్రజలు చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# యువజన కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

**ములుగు, జనవరి 21, ప్రభాతవార్త :** 21012025 న మన ములుగు జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ఉల్లెరావు శ్రావణ్ పుట్టినరోజు సందర్భంగా ములుగు మాజీ డిసిసి అధ్యక్షుడు నల్లెల్ల కుమార్ అన్న, ములుగు మండలా యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ అన్న గారి కాంగ్రెస్ పార్టీ నివాసంలో రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ దనసరి సూర్య గారి ఆధ్వర్యంలో,యువజన నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి రాజేందర్ గారు మారం సుమన్ గారు, నేపాల్ గారు,అన్వేష్ గారు, నాగరాజు అన్న, బండి మదు గారు , గొల్లపెల్లి రాజేందర్ గారు, నాంపల్లి సుమన్ గారు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధికి కొండపర్తి అడుగులు

ఇప్పిటికే పూర్తయిన 5కోట్ల పనులు
విద్య ,వైద్యం,సాగునీరు రోడ్డు పనులకు చేయుత
గ్రామస్తులను అడిగి తెలుసుకున్న గవర్నర్ టీం అధికారులు
. కోట్లనిధలతో కొండపర్తి అభివృద్దినకి బాటలు
అద్దంలో చూపించనున్న సీతక్క ప్రత్యేక కెషి





**తాడ్వాయి ప్రభాతవార్త (21జనవరి)** మండలకేంద్రానికి కూతవేటు దూరంలొఉన్న గిరిజన గ్రామం శతాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోలేదు. ఈగ్రామంపై రాష్ట్రగవర్నర్ కృష్ణదేవ్ కుదృష్టిపడింది. ఈగ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధిచేయాలని నిశ్చయించారు. ఈక్ర మంలొ ఒక ప్రత్యేకమైన అధికారుల టీమ్ నుకొండపర్తికి పంపించారు. ఈఅధికారుల బృందం ఆగ్రామాన్ని సందర్శి ంచారు. ఎవరికి తెలిసకుండా రహస్యంగా ఆగ్రామం వచ్చి ఉదయాన్నె గ్రామస్తులు బయటకు వెల్లకుముందె కలుకుని అన్ని విషయాలు అడికగి తెల్సు కుని వెల్లారు నివేదికను గవర్నర్ కు అందజేసినట్లు సమాచారం. ఈగ్రామంలొ కోట్లరూపాయలతొ పలుఅభివృద్ధి పనులను చేపట్టారు. ఆపనులతొ కొండపర్తి అభువృద్ధి వైపున అడుగులు వేస్తుంది. కమ్యూనిటి హాల్ నిర్మిస్తున్నారు. పనులుముమ్మరంగా సాగుతున్నాయి. రైతులకు కావలసిన సాగునీటి పనులు వాగునీళ్లు వృథాగపోతున్నాయి. చెరువు అభివృద్ధికినోచుకోలేదు. నీళ్లురాక వర్షంనీల్లతోనె ఉంటుంది. ఆనీళ్ల పంటల సాగుకుసరిపోవడం లేదుపంటలు ఎండీపోతున్నాయి. సరైనవైద్యం లేదు అనేకరుగ్మతలతొ గిరిజనులు కొట్టుమిట్టాడుతున్నారు. గవర్నర్ కొండపర్తిని దత్తత తీసుకుసుకున్నారు ఈవిషయం బయట ప్రపంచానికి తెలియదు,.ప్రత్యేక దృష్టితొ పనులు చేపిస్తున్నారు తెలంగాణా రాష్టంలోనే ఈ విషయం ఒక సంచలనం అయింది. పస్రానుంచి ఏటూరునాగారం పోతుండగ తాడ్వాయికి సమీపంలొ 4 కిలోమీటర్ల లొ గ్రామానికి వెల్లే కచ్చారోడ్డు ఉంటుంది. ఇక్కడడినుంచి 5 కీలోమీటర్ల దూరం ఉంటుంది. మద్యలొ దట్టమైన అడవి గుట్ట వాగు ఉంటుంది. ఏదికావలసినా గ్రామస్తులు కాలినడకన, సైకిళ్లమీద భైకులమీద ప్రధానరోడ్డుకు వస్తారు. అక్కడినుంచి 4 కీలోమీటర్లు ఎడమ వైపున వెల్లితే తాడ్వాయి మండలకేంద్రం వస్తుంది.కుడివైపున 14 కిలోమీటర్లు వెల్లితే పస్రాపట్టణం వస్తుంది. ఇక్కడ అన్నిరకాల సౌకర్యం ఉంటుంది. ములుగుజిల్లాకు విసిరి పారేసినట్లుగా కొండపర్తి ఉంటుంది. అదికారులకు చేయిచాపుతే అందినట్లుగా ఉన్నప్పటికి ఈగ్రామాన్ని ఎవరు సందర్శి ంచలేదు అభివృద్ధికి బాటలు వేయలేదు వీల్ల సమస్యలను పట్టించు కోలేదు. రాష్టగవర్నర్ దృష్టికి వెల్లింది. అభివృద్ధికి అడుగులు వేస్తున్నది.హైద్రాబాద్ నుంచి కొండపర్తికి వచ్చిన టిమ్ తొ తాడ్వాయి పంచాయతీ కార్యదర్సి రేగ రాజశేఖర్ ఉండి గ్రామంలో అభిదృద్ధి కావలసిన విషయాలని ఆ టేమ్ గ్రామస్తులను అడుగు తుండగా వెంట ఉన్నారు.పలు విషయాలను తెలిపారు. ములుగుజిల్లాలో అభివృద్ధి కానున్న ఓ కుగ్రామం కొండపర్తి ని అభివృద్ధి పనులు వరించాయి. ఇప్పటికే 5 కోట్లతొ 3 భవనాల పనులు పూర్తి!! ఇప్పటికే 5 కోట్లతొ 3 భవనాల నిర్మాణం పూర్తయింది. పనులుతొందరగా పూర్తిచేయాలను కలెక్టర్ దివాకర్ సంబందిత అధికారులను పురమాయిస్తున్నారు. ఫిబ్రవరిమొదటివారం లొరాష్టగవర్నర్ కొండపర్తిని సందర్సి ంచ నున్నట్లు తెల్సి ంది.కొండపర్తిలొ ఇటీవాల వచ్చిన భూకంపానికి సుమారుగా చాలాఇండ్లు కొట్టుక పోయాయి. ఈవిషయాన్ని సీతక్క గవర్నర్ దృష్టికి తఖసుకెల్లారు. ఈక్రమంలొ కొండపర్తిని నేను దత్తత తీసుకుని అభివృద్ధి చేపిస్తామని హామిఇచ్చారు. ఈకారమంలొ పనులు చక చక అవుతున్నాయి. ప్రారంబోత్స వమే మిగిలింది.

# కాటాపురంలో ముమ్మరంగా పారిశుద్య పనులు

*తాడ్వాయి ప్రభాతవార్త(జనవరి21)*

మండలంలోని కాటాపురంలొ ప్రజలు ఆరోగ్యంగా ఉండెందుకు గ్రామపంచాయతీ అధికారులు శ్రద్ధతీసుకుంటున్నారు. అందుకు కావలసిన చర్యలను చేపడుతున్నారు. జి పి పరిధిలోని ప్రతీవార్డులొ రోడ్లను శుభ్రంగా ఉంచడం, రోడ్లకు ఇరువైపుల చెత్త, చెదారం లేకుండా ఏరివేయడం వంటిపనులు నాలుగురోజులు చేస్తున్నారు. రామాలయవీదిలొ డ్రైనేజిలొ ఉన్నటువంటి మురికి , నీళ్లను తొలగించడం, బ్లీచింగు చల్లడం మురికి కాలువల్లొ దోమలు పెరగకుండా ఫినాయిల్ చల్లించడం వంటివి చేసడు తున్నారు. గ్రామంలొ దోమలు బెడదను నివారించుటకు ఐకాన్ పోగను స్ప్రేచేస్తున్నారు. ప్రతీవార్డులొ సాయంత్రం సమయంలొ ఈపోగచిమ్మటం మూలంగా దోమల బెడద నివారణ సాద్యమోతుంది. కారోబార్ యాఖూబ్ ఆద్యర్యంలొ జి పి కార్మికులు పనులు చేస్తున్నారు. గ్రామంలోని ప్రతీవార్డు పరిశుభ్రంగ ఉండేందుకు అనునిత్యం. రోడ్లకు ఇరువైపుల చెత్తా,చెదారం లేకుండా ఏరి వేస్తున్నారు. ఇదిలా ఉండగా వర్షం కురిస్తె నీళ్ల సైడుకాలువల్లో నిలవ కాకుండా డ్రైనేజిపనులు కూడచేస్తున్నారు. పంచాయతీ కార్యదర్సి పర్యవేక్షనలొ పనులు నడుస్తున్నాయి .కారోబార్ ఎప్పటికప్పుడు పనులను చేపిస్తున్నారు. జి పి సిబ్బంది పనులు బాగాచేస్తూ అధికారులు మన్ననలు పొందుతున్నారు.గ్రామంలో ఏసమస్య వచ్చినా గ్రామ సభద్వార పరిస్కరించు కోవా లని , మండలభివృద్ధి అధికారులు, స్పెషల్ అధికారి



కేశవరావు తెలుపుతున్నారు.గ్రామంలోని వార్డుల్లో,గ్రామానికి సంబందించిన సమస్యలను గ్రామసభల్లో, లేకపోతె ఎంపిడిఓ,,,తహశీల్దార్ దృష్టికి తీసుకెల్లడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ప్రతీపౌరుడు గ్రామసభలొ అభివృద్దిపై మాట్లాడిన సమస్యలను పరిస్క రించ బడుతాయి .తప్పకుండ పరిస్కరించుకోవచ్చును.ప్రజలఆరోగ్యం కోసం చేపట్టెపనులు ముమ్మరంగా చేస్తున్నారు. తాగునీటి సరఫరా బాగానే ఉంది. పారిశుద్య పనులు చేపట్టడంతొ కలుషితవాతావరణం లేకుండా ప్రజలు ఆరోగ్యంతొ ఉన్నారు కాటాపురం గ్రామపంచాయిలొ కారోబార్ కృషిమరువలేని విధంగా ఉందంటున్నారు.

## ఏజెన్సీ విద్యకు రానున్న బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)** ఏజెన్సీ విద్యకు రానున్న బడ్జెట్ లో ప్రత్యేక కేటాయిపులు ఇవ్వాలని ఏటిఎఫ్ మండల అధ్యక్షులు బోదెబోయిన జయరాం ప్రభుత్వాన్ని ప్రకటనలో కోరారు.మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆదివాసీ టీచర్స్ పెడరేషన్ తెలంగాణ నూతన కాలమా నిని ఉపాధ్యాయ బృందంతో ఆవిష్కరించారు.ఈ సందర్భాగా అయన మాట్లాడారు.ఏజెన్సీ విద్యా ఉపాధి కల్పనకు ప్రభుత్వ పెద్ద పీట వేయాలని డిమాండ్ చేసారు.ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచడం వలన కొన్ని లక్షల మంది నిరుద్యోగ యువత అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు కోల్పోయి భవిష్యత్ అంధకారంలోకి పోతుందని వాపోయారు.ఏజెన్సీ డియస్సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఉద్యోగ పెన్షనర్లకు పీఆర్సీ ప్రకటించాలని ప్రకటనలో కోరారు.ఈ కార్యక్రమం లో జె సుజాత,బి జీవన జ్యోతి,ఎ భాగ్యలక్ష్మి,టి వెంకటరమణ,సిహెచ్ శైలజ,బి కవిత,సంధ్య తదితరులు పాల్గొన్నారు.







## ఇంగ్లీష్ లో జిల్లా స్థాయి బహుమతి

*ఏటూరునాగారం రూరల్, జనవరి 21(ప్రభాతవార్త).*





ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసో సియేషన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ మరియు ఉపాన్యాసం కాంపిటీషన్లో జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాలకు చెందిన కె సుష్మ శ్రీ 9 వ తరగతి విద్యార్థిని రాత పరీక్ష లో తృతీయ బహుమతి సాధించడం జరిగింది, ఈ సందర్భంగా గైడ్ టీచర్ కోడి వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, మరియు విద్యార్థిని శుష్మశ్రీ లను పాఠశాల హెడ్ మాస్టర్ కొయ్యడ మల్లయ్య శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియచేశారు.

## నేడు రాజుపేటలో గ్రామ సభ.

*మంగపేట జనవరి21, ప్రభాత వార్త.*

మంగపేట మండలంలోని రాజుపేట గ్రామంలో బుధవారం ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్హుల జాబిత గురించి ప్రజా పాలన గ్రామసభ ఉంటుందని. కావున పై నాలుగు పథకాలకు సంబంధించి ఎవరి పేర్లైనా రాకుండా ఉంటే వారు ఈ గ్రామసభయందు కొత్తగా ధరకాస్తు పెట్టుకో వాలని ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు దారులు అప్లై చేయాల్సి న అవసరం లేదు. కావున గ్రామ ప్రజలందరూ గ్రామసభకు హాజరుకాగలరని గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ కోరారు.

## మంద కృష్ణ మాదిగని అవమానించిన వారిని అరస్ట్ చేయాలి.

గుగ్గిళ్ల సురేష్ మాదిగ.

**మంగపేట జనవరి21, ప్రభాత వార్త** మంగపేట మండల కేంద్రంలో ఉన్న



పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి పై చర్య తీసుకోవాలని కోరుతూ మంగపేట పోలీస్ స్టేషన్ లొ ఫిర్యాదు ఎస్సీ వర్గీకరణ జరగడమే సామాజిక న్యాయమే ధ్యేయంగా మందకృష్ణ మాదిగ 30 సంవత్స రాలుగా సమాజం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుంటే పసుల రామ్మూర్తి అనే వ్యక్తి ప్రజలను రెచ్చగొట్టే విధంగా మందకృష్ణ మాదిగని కించపరిచే విధంగా అవమానకరంగా మాట్లాడిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని, రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లకు ఈ దేశంలో ఉండే అర్హత లేదని అసభ్యంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడినందుకు వెంటనే అతనిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలి వర్ధిల్లాలి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వం ఎం ఆర్ పీ ఎస్ ఎం ఎస్పీ మంగపేట మండల నాయకులు మంగపేట పెద్ద మాదిగ గుండేటి సత్యం మాదిగ లంజపెల్లి రాజు మాదిగ లంజపెల్లి రవీందర్ మాదిగ లంజపెల్లి సమ్మయ్య లంజపెల్లి తరుణ్ మాదిగ లంజపెల్లి సిద్దు మాదిగ తదితరులు పాలుగోన్నార

# పేరుకు పోయిన బకాయిలు మున్సిపల్ ఆదాయానికి గండి

## భారీగా దుకాణాల బకాయిలురూ.45లక్షలకు పైగా

## పెండింగ్‌నోటీసులతో సరిపెడుతున్న అధికారులు

*(పరకాల ప్రభాతవార్త )*

మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే అద్దె వసూళ్లపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పురపాలిక పరిధిలోని దుకాణాల అద్దెలు రూ.లక్షల్లో పేరుకపోయాయి. పురపాలక లో రోజు రోజు కి పాత బకాయిలు పేరుకుపోయిన అభివృద్ధికి ప్రతిబంధకంగా మారాయి. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లిస్తేనే మున్సిపాలిటిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుంది. కానీ కొంత మంది సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరిస్తున్న మరికొంతమంది మొండికేయటంతో మున్సిపాలిటీలో పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకపోయినట్లు తెలుస్తుంది. ఈ దుకాణాల అద్దె వసూలు కాక... మున్సిపల్ ఆదాయానికి గండి పడుతోంది. పరకాల పురపాలక సంఘం పోలీస్ స్టేషన్ ఎదురుగా రెండు చోట్ల, అమర ధామం సమీపంలో, కూరగాయల మార్కెట్ రోడ్డులో రెండు చోట్ల షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించింది. వాటిని టెండర్ ప్రక్రియ ద్వారా అద్దెకు ఇచ్చింది. కొన్నేళ్లు సక్రమంగానే కిరాయిదారులు అద్దెను చెల్లించారు. వ్యాపారం నడవకపోవడంతో కిరాయి చెల్లింపులకు ఇబ్బంది ఏర్పడింది. ఇప్పటికీ కొన్ని నెలలుగా అద్దెలు చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. పరకాలలో పురపాలక సంఘం కాంప్లెక్స్ లను నిర్మించి ఉపాధి కల్పనకు పాటుపడడం గమనార్హం. కొందరు రాజకీయ పలుకుబడిని ఆసరా చేసుకొని సక్రమంగా అద్దెలు చెల్లించకపోవడం గమనార్హం. మరికొందరు తాము తీసుకున్న కాంప్లెక్స్ ను మరి కొందరికి అద్దెలకిచ్చుకున్నారు.దీంతో పురపాలక సంఘానికి గండి పడింది. కొన్ని కాంప్లెక్స్ లకు అద్దెలు చెల్లించాలని తాళాలు వేయడం గమనార్హం. సరైన చర్యలు అధికారులు తీసుకోకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. 27 దుకాణాలు... రూ.45 లక్షల బకాయిలు పరకాల మున్సిపల్ కాంప్లెక్స్ 27 దుకాణాలకుగాను అద్దె బకాయిలు పేరుకుపోయాయి. వీటి నుంచి పురపాలక సంఘం కార్యాలయానికి రూ.45 లక్షలు రావలసి ఉంది. వీటిలో కొన్ని దుకాణాలకు చెందినవారు బకాయిలు చెల్లించలేదు. వీటిని వసూలు చేయాల్సిన బాధ్యతను సంబంధిత సిబ్బందికి పూర్వపు కమిషనర్ అప్పగించారు. ఈ దుకాణాలకు నోటీసులు అందించి... మున్సిపల్ కార్యాలయ సిబ్బంది చేతులు దులిపేసుకున్నారు. కొత్తగా వచ్చిన కమిషనర్ శుష్మ మున్సిపల్ పరిధిలోని బకాయిలు చూసి అవాక్కయ్యారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది మార్చి నాటికి ఈ షాపుల బకాయిల వసూలు సాధ్యమేనా? అని పట్టణ ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులు రూ.500 ఇంటి పన్ను చెల్లించకపోతే ఒత్తిడిపెట్టి.. వసూలు చేసే సిబ్బంది.. వ్యాపారులు రూ.లక్షల్లో అద్దె బకాయిలు ఉన్నా చోద్యం చూడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కలెక్టర్ పురపాలక సంఘం పై దృష్టి సారిస్తే తప్ప ఖజానా నిండేలా లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. నోటీసులు బేఖాతర్...పన్నులు చెల్లించని దుకాణాల యజమానులకు అధికారులు నోటీసులు జారీ చేస్తున్న బకాయిదారులు మాత్రం నోటీసులకు స్పందించటం లేదు. మున్సిపాలిటీలో నోటీసుల జారీ ఒక నామమాత్రపు ప్రక్రియగా మిగిలి పోతుందని పలువురు అంటున్నారు. దీంతో అధికారులు బకాయిలు చెల్లించని వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వ పథకాలు.

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

*శాయంపేట, జనవరి 21, ప్రభాతవార్త:*

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయబోతున్న నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రజా ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శాయంపేట మండలం తహారాపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికపై గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ కార్యదర్శి కె.అజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మంగళవారం ఎమ్మెల్యే గండ్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఈనెల 26 నుండి ప్రారంభ అవుతుందని వెల్లడించారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ఈనెల 21నుండి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అర్హులను గుర్తించడం కోసం పరకాల ఆర్డిఓ ,స్థానిక తహసిల్దార్ కు అధికారం ఉందని నిరుపేదలైన వారికి మాత్రమే ఈ ప్రభుత్వ పథకాలు వర్తించే విధంగా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. తహారాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరూ గుట్టలకు బాంబులు పెట్టి రాళ్లను పిండి చేస్తే గ్రామంలో ఉన్న ఇండ్లు క్రాకులు ఇచ్చి కూలిపోతే ప్రజల పక్షాన పోరాటాలు చేశానని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అయ్యాక క్రషర్ల వల్ల గ్రామ ప్రజలకు ఇబ్బందులు ఎదురుకోకుండా ఒక్కో క్రషర్ కు కోట్ల చొప్పున జరిమానా వేయించి మూసేస్తే కోర్టుకు పోయి స్టే తెచ్చుకొని మళ్లీ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రషర్లను అతి త్వరలో మూపిస్తనని గ్రామసభ ద్వారా తెలిపారు. కావున రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ, డిడబ్ల్యుఓ జయంతి,తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర,ఏవో, ఏపీవో అనిత, గంగజమున ఆర్ఐ రమేష్ ఖన్నా, ఎం పి ఓ బి రంజిత్ కుమార్, ఏఈఓ ,పంచాయతీ కార్యదర్శులు కె అజయ్, తిరుపతి మండల మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సభల్లో హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు అత్యంత ప్రధానం

## - హెల్ప్‌డెస్క్‌ల ద్వారా కొత్త దరఖాస్తుల స్వీకరణ

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

గ్రామ/వార్డు సభల నిర్వహణలో హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు అత్యంత ప్రధానమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆర్డీవోలు, ఎస్డీసీలు, మండలప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లు, అన్నిమండల, వార్డుస్థాయి క్లస్టర్ అధికారులతో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి గ్రామ/వార్డు సభల నిర్వహణపై టెలీ కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించి, మంగళవారం జరిగిన ఏర్పాట్ల తీరుపై అడిగి తెలుసుకొని, దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 26న తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమపథకాల అమలుకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో ఈసభలపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సమస్యాత్మక గ్రామాలు/వార్డుల్లో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామసభలకు హాజరయ్యే ప్రజలకు నీడ, టెంట్‌లు, కుర్చీలు, బల్లలు, తివాచీలను పరచాలని, తాగునీరు వంటి తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని, గ్రామ/వార్డు స్థాయిలో సమయానుగుణంగా జరిగేలా చూడాలన్నారు.ప్రతీ గ్రామ/వార్డు సభల్లో హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు అత్యంత ప్రధానమని, డెస్క్ ల ద్వారా కొత్త దరఖాస్తులను, సర్వే పరిశీలన అభ్యంతరాలను స్వీకరించాలని వెల్లడించారు.రైతుభరోసా సర్వేఅర్హుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా జాబితా, రేషన్ కార్డులకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల జాబితా, మీసేవా దరఖాస్తుల జాబితా, సర్వేపరిశీలనలో లబ్ధిదారుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇంటి స్థలంఉన్న వారిజాబితా, ఇంటి స్థలం లేనివారి రెండు జాబితాలను ఈ సభలలో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, ఏఒక్క జాబితాలో కూడా తప్పిదాలకు గురికావొదన్నారు. ఈ లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగుతుందని, అనవసర అపోహాలకు గురికావొద్దని, ఈ గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాకనే తుది జాబితాను ప్రకటిస్తామనే విషయాలను చాలా ప్రాధాన్యతతో సంయమనం పాటిస్తూ క్షుణ్ణంగా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు.అదేవిధంగా హెల్ప్‌డెస్క్‌ల వద్ద కొత్త దరఖాస్తులు, సర్వేపరిశీలన అభ్యంతరాల రిజిస్టర్‌లను తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించాలని, ఆరిజిస్టర్ లలో ప్రతిదీ నమోదు చేయాలని, వాటిని ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామ/వార్డు సభల్లో పకడ్బందీగా పోలీసుబందోబస్తును నిర్వహించాలని సూచించారు.టెలీకాన్ఫరెన్స్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీషా, జనగామ ఆర్డీవో గోపీరామ్, ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*కేసముద్రం, జనవరి 21, ప్రభాతవార్త*

మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన పలువురికి కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన ఆర్థికసహాయ చెక్కులను మహబూబాబాద్



ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ చేతుల మీదుగా మంగళవారం అందజేసారు. గ్రామానికి చెందిన దేవులపెల్లి అనూష, పుట్ట యామిని, గడ్డం సమతలకు కళ్యాణలక్ష్మి మంజూరు కాగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వీటిని అందజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, గుగులోతు దస్రునాయక్, కదిర సురేందర్, జల్లే యాకాంబ్రం, పుట్ట ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లోని సీట్లకు ప్రవేశపరీక్షకోసం దరఖాస్తుల ఆహ్వానం

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :*

గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో 5వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్‌ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు సీఓఈలలో 9వ తరగతి ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతుల్లో ఖాళీలకొరకు ప్రవేశాలు, టీజీటీడబ్ల్యూఆర్‌ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి ప్రవేశాలు, టీజీఎస్డబ్ల్యూఆర్‌ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్‌గిరి ఫైన్‌ఆర్ట్స్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు 2025-26 విద్యాసంవత్సరానికి గాను కామన్ ప్రవేశ పరీక్షకు (ఇంగ్లీషు మీడియం) జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం దరఖాస్తులను వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలన్నారు. అలాగే దరఖాస్తులకు చివరితేదీ వచ్చే నెల ఫిబ్రవరి 1 అని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదిన ఉంటుందని పేర్కొన్నారు.



దరఖాస్తు చేసుకొనుటకు కులం, ఆదాయం,ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికేట్ ప్రతులతోపాటు ఫోటోలుఅదే విధంగా సర్టిఫికెట్స్ సత్వర జారీకోసం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం 9052308621 నంబర్‌లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈసహాయ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ:

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**22 వ డివిజన్ లో వార్డు సభ లో పాల్గొన్న కమిషనర్...**

**దరఖాస్తుదారుల అనుమానాల నివృత్తికి హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు....**

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం నగర పరిధిలోని 22 వ డివిజన్ ఇన్నర్ వీల్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన వార్డు సభలో కమిషనర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా వార్డు సభలను నిర్వహించడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన లబ్ధిదారులు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని అన్నారు. దరఖాస్తు దారుల అనుమానాల నివృత్తికి ప్రత్యేకంగా వార్డు సభలు జరిగే ప్రాంతాల్లో, సర్కిల్ కార్యాలయం లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులో భాగంగా స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న వారు, స్థలం లేకుండా ఇళ్ళు కావాలని దరఖాస్తు చేసుకున్న నిరుపేదల జాబితాలను వేరు వేరు గా తయారు చేయడం జరిగిందని, క్షేత్ర స్థాయి లో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని ఆయా పథకాలకు ఎంపిక చేస్తామని అన్నారు. ప్రస్తుతం ప్రదర్శిస్తున్న జాబితాలో పేరు లేనివారు నిరుత్సాహ పడవలసిన పనిలేదని తెలిపారు. ఇందిరమ్మ కమిటి సభ్యులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల నుండి ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం ఐతే పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా సహకరించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి రెవెన్యూ అధికారి షహజాదీ బేగం రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విజయ్ సోహైల్ వార్డ్ ఆఫీసర్ స్రవంతి ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు.







## గ్రామసభల నిర్వహణపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి

**నజర్గ్రామ సభలో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

వరంగల్ క్రైమ్ , ప్రభాత వార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసమై మంగళవారం నుండి గ్రామ సభల కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి.వరంగల్ నగరంలోని డివిజన్ల పరిధిలోను జరుగుతున్న గ్రామ సభలపై వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేక దృష్టి సారించి హాజరయ్యారు. గ్రామ సభల నిర్వహణ తీరుతెన్నులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోతున్న తీరును పర్యవేక్షించారు. సర్కార్ లక్ష్యానికి ఎవ్వరు ఆటంకాలు,అడ్డంకులు సృష్టించకుండా ప్రశాంతంగా, సజావుగా కొనసాగే విధంగా పోలీస్ డిపార్ట్మెంట్ పరంగా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేరుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. గ్రామ సభలను పూర్తి ప్రశాంతంగా జరిపే విధంగా పోలీసు సిబ్బంది పని చేస్తుందని స్పష్టం చేశారు.ప్రజల ముంగిటకు వస్తున్న అధికారులకు ప్రజలు ఫిర్యాదులు అందజేస్తే, పరిష్కారించే ప్రయత్నాలు చేస్తారని గుర్తించి, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.వరంగల్ నగరంలోని 22వ డివిజన్ లో నిర్వహించిన గ్రామ సభకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు. పోలీస్ బందోబస్తు తీరుతెన్నులను పరిశీలించడంతో పాటు సభ ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో పాటు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్వాడా ఇన్స్పెక్టర్ తుమ్మ గోపిరెడ్డి పాల్గొన్నారు. గ్రామ సభలో వృద్ధురాలికి బాసట వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న గ్రామ సభకు హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజల విజ్ఞప్తులు స్వీకరించన అనంతరం తిరిగి వెళ్లే క్రమంలో ఎదురుపడ్డ వృద్ధురాలిని వరంగల్ పోలీస్ కమిషనర్ యోగ క్షేమాలు అడిగి తెలుసు కొన్నారు. తనకు వృద్ధాప్య పించన్ రావడం లేదని సిపి ముందు వాపోయింది.తక్షణమే స్పందించిన సిపి సంబంధిత అధికారుల దృష్టికి వృద్ధురాలి సమస్యను తీసుక వెళ్ళారు. వృద్ధురాలికి తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## పోలీస్ జాగిలానికి చిక్కిన గంజాయి బ్యాగ్

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త

కాజీపేట రైల్వే స్టేషన్ లో రహస్య ప్రదేశం రవాణా సిద్ధంగా వున్న నాలుగు కిలోల గంజాయి బ్యాగ్ ను మంగళవారం పోలీస్ జాగిలానికి చిక్కింది. వివరాల్లోకి వెళితే కాజీపేట రైల్వే స్టేషన్ నుండి పెద్ద మొత్తంలో




గంజాయిని తరలిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం కు మంగళవారం ఉదయం అందిన సమాచారంతో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు పోలీస్ జాగిలాలతో కాజీపేట రైల్వే స్టేషన్లో ప్రయాణికులతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేయగా ఫ్లాట్ ఫారం 1 చివర వరంగల్ వైపులో ప్రయాణికులు కూర్చుండే బల్ల రహస్యం భద్రపర్చిన బ్యాగ్ వద్ద పోలీస్ జాగిలం అరవడంతో అప్రమత్తమైన పోలీసులు బ్యాగ్ ను తెరిచి చూడగా అందులో నాలుగు కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకునే దర్యాప్తు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివకేశవులు,ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

మోసపూరిత వాగ్దాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ప్రజల సోమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. ఇందులో భాగంగానే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో పాటు పిరమిడ్ లాంటి స్కీంల ద్వారా ప్రజల నుండి డబ్బును దోచేస్తున్నారు. ఈ స్కీంల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నేరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో ఈ స్కీంలను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత రుసుముతో ప్రాథమిక సభ్యత్వాన్ని కల్పించడం జరిగింది. సభ్యత్వం పొందిన వారితో మరికొంత మంది వ్యక్తులను సభ్యత్వం కల్పిచే ఎక్కువ మొత్తం పెట్టిన పెట్టుబడికి రెట్టింపు వస్తుందని, ఎక్కువ మొత్తంలో సభ్యులను సభ్యులుగా చేర్పిస్తే పెద్ద మొత్తంగా డబ్బు వస్తుందని ప్రజలను మభ్యపెడుతూ కోట్లల్లో డబ్బు కొల్లగొట్టడం ఈ మల్టీ లెవెల్ స్కీంల ప్రధాన లక్ష్యమని ప్రజలు ముందుగా ఇది గుర్తించాలి. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళు ప్రజల ఆత్యాశను తమ అయుధాలు మార్చుకొని సామాజిక మాద్యమాలు, మెయిల్స్ ద్వారా, ఇతర ప్రచార సాధనాల ద్వారా ప్రజల బలహీనతలను లక్ష్యంగా చేసుకొని ప్రజల దృష్టిని ఆకర్షించే రీతిలో ప్రకటనల పట్ల ప్రజలు మోసపోవద్దని. ఇలాంటి స్కీం పట్ల నిరంతరం ఆప్రమత్తంగా వ్యవహరించాల్సి వుంటుందని. ఏవరైన ఇలాంటి స్కీంల ద్వారా మోసపోయినట్లుగా భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్కుగాని లేదా https://www.cybercrime.gov.in అనే వెబ్సైట్లో కానీ సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి. ఆలాగే సైబర్ నేరాల భారీన పడిన బాధితులు కమిషనరేట్ పరిధిలో సైబర్ సెక్యూరిటీ అధ్వర్యంలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ల్కోనెనా బాధితులు ఫిర్యాదు చేయవచ్చని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ముగ్గురు ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఇన్స్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయినవారిలో వరంగల్ కు అలాట్ అయిన ఎస్. శ్రీనివాస్ ను నెక్కొండ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ గా నియమించారు., ఆక్కడి ఇన్స్ స్పెక్టర్ గా కొనసాగుతున్న చంద్రమోహన్ ను స్పెషల్ బ్రాంచ్ కు ,అలాగే ఎస్. బి లో ఉన్న ప్రతాప్ ను మల్టీ జోన్ కు సరెండర్ చేశారు. .. ఎల్కతుర్తి ఎస్సైగా ప్రవీణ్ కుమార్ నియామకం.. ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా సి. సి. ఆర్. బి లో పనిచేస్తున్న ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ను నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై రాజ్ కుమార్ పై సస్పెన్షన్ వేటు పడిన విషయం తెలిసిందే. ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిదిలో అనేక అక్రమ. దందాలు కొన్నసాగుతున్నాయి. కట్టడి చేయాల్సిన ఖాకీలే అక్రమార్కులకు వంతపడుతున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ బదిలీ జరిగినట్లు భావిస్తున్నారు.

## మోకు దెబ్బ క్యాలెండర్ ఆవిష్కరించిన తీన్మార్ మల్లన్న

వరంగల్ ప్రతినిధి , ప్రభాతవా

మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోనిఅశోక కాన్ఫరెన్స్ హాల్ లో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మోకు దెబ్బ క్యాలెండర్ ను తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూర రాంధాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రో" కట్టగాని రవీందర్ గౌడ్, ప్రో " కూరపాటి వెంకట్ నారాయణ పాల్గొని ప్రసంగించారు. తీన్మార్ మల్లన్న, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభలో 50 శాతం పైగా ఉన్న బీసీలు ఖ్లీ, ఖ్మీ లను కలుపుకోని 2029 సాధారణ న్నికలలో బీసీ ముఖ్య మంత్రి అయ్యే విధంగా అన్ని కుల సంఘాలు ఐక్యంగా ఉద్యమించి రాజ్యాధికారం సాధించాలని అదిశగా మోకుదెబ్బ నాయకులు కార్యకర్తలు కల్లు గీత వృత్తి రక్షణ తో పాటు బీసీ లకు రాజ్యాధికారం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం ద్వారనే అన్ని సమస్యలకు పరిస్కారం దొరుకుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజు యాదవ్, బీసీ నాయకులు భీమగాని యాదగిరి గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూర రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, తెలంగాణ గౌడ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనంతుల కవిత గౌడ్, హన్మకొండ, వరంగల్, మహబూబబాద్ జిల్లాల నాయకులు పెరుమాండ్ల శ్రీరాం గౌడ్, తిప్పని రవీందర్ గౌడ్, టి.వి.రాజు గౌడ్, బొమ్మగాని శ్యాం గౌడ్, పొలాగాని జితేందర్ గౌడ్, గుంటి విద్య సాగర్ లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని గౌడ కులస్తులు గీత కార్మికులు పాల్గొన్నారు.



## ఎల్కతుర్తి ఎస్ఐ గా రాజ్ కుమార్..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలం కేంద్రంలో పోలీస్ అధికారిగా పనిచేసిన గోదారి రాజకుమార్ బదిలీపై వెళ్లగా వారి స్థానంలో. వారి స్థానములో



ఎస్సై గా ప్రవీణ్ కుమార్ ఎల్కతుర్తికి బదిలీ అయినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ షా ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు ఇంతకుముందు విధులు నిర్వహించిన రాజ్ కుమార్ విధులనుండ్డి బదిలీ పై వెళ్ళగా వారి స్థానములో పై అధికారుల ఆదేశాల మేరకు ప్రవీణ్ కుమార్. ఎల్కతుర్తి కి బదిలీ అయినట్లు ఒక ప్రకటన తెలిపారు...

# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :*

లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం, జనగామ మండలంలోని శామీర్పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజాపాలన గ్రామసభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులకు ఈపథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ యొక్క ఉద్దేశ్యమని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకింద ప్రజాపాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి రూ.12వేలు అందించడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20రోజులు పని చేసిన భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ఇంకా మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వారిని కూడా ఈపథకంలో చేర్చడం జరుగుతుందని వివరించారు.వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమమే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అంశంగా రైతుభరోసా పథకంకింద పంటపెట్టుబడి సహాయాన్ని ప్రతిసంవత్సరం ఎకరాకు రూ.12వేల పెంచడం జరిగిందని, వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయాన్ని అందించేందుకు నిర్ణయించిందని, వ్యవసాయ యోగ్యంకాని భూములకు ఈ సహాయం వర్తించదని, అర్హులైన రైతులందరూ ఈ పంట పెట్టుబడి సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కొత్తగా రేషన్ కార్డులు కింద ప్రభుత్వం దగ్గరున్న వివరాల ఆధారంగా రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి, అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని, మీసేవా ద్వారా రేషన్‌కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామసభల ద్వారా ఆమోదించుకొని, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందని, ఇంతేకాకుండా, ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలచుకుంటే, వాటిని కూడా స్వీకరించి, పరిశీలన చేయడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామసభలకు హాజరుకాలేని వారు మండలకేంద్రంలో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తులు ఇవ్వవచ్చని, వీటిని కూడా పరిశీలించి, అర్హులందరికీ రేషన్‌కార్డులు జారీచేయడం జరుగుతుందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంకింద గత గ్రామ సభలో ఇళ్లులేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని, ఈక్షేత్ర పరిశీలనలో ఇంటి స్థితిగతులను, ఇప్పుడు నివసిస్తున్న ఇంటి కప్పు వివరాలు, ఇల్లు నిర్మించుకోవడానికి కావల్సిన స్థలాన్ని పరిశీలించి, చిత్రాలు కూడా తీసుకోవడం జరిగిందని, 40ఏళ్ల లోపు యువ వితంతువులు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, భూమి లేని నిరుపేదలు (ఉపాధి హామీ కూలీలు), ట్రాన్స్ జెండర్ లను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందని, ఇల్లు కట్టుకునేందుకు స్థలం ఉన్న వారిది ఒక జాబితాగా, స్థలం లేని వారిది రెండవ జాబితాగా ఈ గ్రామసభల్లో ప్రదర్శించడం జరిగిందని, ఇందులోని వివరాలను సరిచూసుకోవాల్సిందిగా కోరారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయగలరని విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేయనివారు, చేసినా కూడా ఈ జాబితాలలో పేరు లేనివారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని, లేనిచో మండల/మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోగలరని, అన్ని వివరాలు సేకరించిన తరువాత అర్హులైన అందరికి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సంపత్ కుమార్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కొన్నె చెరువును చూస్తే బాధ అనిపిస్తుంది

## - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :*

మండలంలోని కొన్నె చెరువును చూస్తే బాధ అనిపిస్తుందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వందల ఎకరాలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు చెరువులో నీళ్ల లేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గోదావరిలో పుష్కలంగా నీళ్ల ఉన్నా, సమ్మక్క బ్యారేజ్ వద్ద పంపులు ఉన్నా ఎందుకు నీరు రావడం లేదన్నారు. ఈ ప్రభుత్వానికి చెరువు నింపాలనే చిత్త శుద్ధి లేదన్నారు. గత ప్రభుత్వంలో 24గంటల కరెంటు ఉండేదని, 30లక్షల మోటార్లకు కొత్త కనెక్షన్‌లు ఇచ్చామన్నారు. గతంలో కేసీఆర్ సంవత్సరానికి ప్రతీనియోజకవర్గ ఎమ్మెల్యేకు రూ.5కోట్లు పార్టీలకు అతీతంగా నిధులు ఇచ్చారని, కానీ నేడు తాను గెలిచిన తరువాత ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ప్రస్తుత మంత్రి సీతక్క ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఆమె నియోజకవర్గంలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయించారని గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పాలనను, ప్రస్తుత ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించాలన్నారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏంచేసిందో అడగాలన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన దొంగ హామీలకు మోసపోయి గోసపడుతున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలని, ప్రజలతో కలిసి పని చేయాలని, ప్రతి ఊరిలో గులాబీ నేతలను గెలిపించి బీఆర్‌ఎస్ సత్తా చాటాలన్నారు. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి సగం మందికి కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఏడాదికి రెండుసార్లు ఎకరానికి రూ.10వేల చొప్పున రైతుబంధును పంట సాగుకు ముందే అందించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కొనసాగిస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మంత్రులంతా అబద్ధాలు అడుతున్నారని, 80లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 6లక్షల మందికే కార్డులిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వకపోతే నిలదీస్తామని పల్లా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రైతు సమన్వయ కమిటీ జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు బి.చంద్రారెడ్డి, మాజీ ఎంపిపి భావండ్ల కృష్ణం రాజు, మాజీ జెడ్పిటిసి వేముల స్వప్న విద్యాసాగర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నరసమ్మ సిద్దిరాములు, గ్రామశాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్దారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్, తాటికొండ రామంజనేయులు, బిఆర్‌ఎస్ నాయకులు తేలు శ్రీనివాస్, అంబాల క్రాంతికుమార్, ఉమ్మెంతల మల్లారెడ్డి, ఉమ్మెంతల బాల్‌రెడ్డి, చెవిటి శ్రీకాంత్, ఎంటే శ్రీనివాసు, వేముల సంపత్, కార్యకర్తలు, భారీగా గ్రామప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదల పాదపద్మారాధన పూజ

*చిల్పూర్, జనవరి 21 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆలయము నందు మకరసంక్రాంతి మంగళవారం పురస్కరించుకొని ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజను బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ చైర్మన్ శ్రీ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజలు జరిపించుకున్నారు. స్వామివారి అష్టదల పద్మారాధన పూజకు వివిధ గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. అదేవిధంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంటలిజెన్స్ ఎస్‌పి ఆర్.భాస్కర్‌రావు, డిఎస్‌పి. ఏ.సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# నాలుగు పథకాలపై గ్రామసభలు

*బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మంగళవారం పలుగ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్న



రైతుభరోసా, ఇందిరమ్మఇల్లు, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మంగళవారం మండలంలోని తమ్మడిపల్లి, ఆలింపూర్,సాల్వాపూర్, ఇటుకాలపల్లి,బసిరెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి, నారాయణపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఇందులో ఆపథకాలకు సంబంధించిన అర్హులైన జాబితాను చదివి వినిపించగా వీరిలో కొందరు అభ్యంతరాలు వ్యక్తంచేశారు. ఆత్మీయ భరోసాకు అనర్హులను ఎంపిక చేశారని అభ్యంతరం చేశారు. కొత్త దరఖాస్తులను స్వీకరించి అర్హులకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామసభల స్పెషల్ అధికారులు, అన్ని గ్రామసభలలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టి యూత్‌అధ్యక్షుడు ఎద్దు హరిష్ అయా గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శం.. కొడూరు శివకుమార్

*బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :*

అన్నీ వర్గాల వారికి ప్రజాసేవ చేస్తున్న కొడూరు శివకుమార్ సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలం కొన్నె గ్రామంలో కోడూరు పాండారి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సామాజిక కార్యకర్త కోడూరు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా గ్రామప్రజలకు ఉచిత మంచినీటి క్యాన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం కోడూరు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, నా గ్రామ ప్రజలకు సేవా చేసుకోవడం నా అదృష్టమని, పిలవగానే ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన కోడూరు శివకుమార్‌గౌడ్ ను అభినందించారు. అలాగే తన దృష్టికి తీసుకొచ్చిన గ్రామసమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ కమిటీ మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు బి.చంద్రారెడ్డి, బి.కృష్ణంరాజు, మాజీ జెడ్పిటిసి వేముల స్వప్న విద్యాసాగర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ నరసమ్మ, సిద్దిరాములు, గ్రామశాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్దారెడ్డి, తాటికొండ రామంజయులు, పిఏసిఎస్ మెంబర్ వేముల లక్ష్మణ్ గౌడ్, బిఆర్‌ఎస్ నాయకులు తేలు శ్రీనివాస్, అంబాల క్రాంతికుమార్, ఉమ్మెంతల మల్లారెడ్డి, ఉమ్మెంతల బాల్‌రెడ్డి, చెవిటి శ్రీకాంత్, ఎంటే శ్రీనివాసు, వేములసంపత్, కార్యకర్తలు, భారీగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# అట్టహాసంగా ప్రారంభమైన గ్రామ సభ

## -గ్రామ సభల్లో వినతుల వెల్లువ

## -దరఖాస్తులు స్వీకరించడం నిరంతర ప్రక్రియ

## -కలెక్టర్ సత్యశారద

నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు తదితర అంశాలపై గ్రామ సభలు ఏర్పాటు చేయగా సోమవారం మండలంలోని రేలకుంట, అర్షనపల్లి, కన్నారావుపేట, కొండాపూర్, రామతీర్థం, ఆసరవెల్లి గ్రామాలలో సోమవారం అట్టహాసంగా గ్రామ సభలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ ఇటీవల ప్రజాపాలనలో ప్రభుత్వం స్వీకరించిన దరఖాస్తులలో లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలో బహిరంగంగానే ఎన్నిక చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. కొంత మంది దరఖాస్తు చేసుకోలేదని ఆందోళన చెందుతూ గ్రామ సభలకు దరఖాస్తును తీసుకురాగా వాటిని సంబంధిత అధికారులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలు చింతించాల్సిన అవసరం లేదని కలెక్టర్ గ్రామ ప్రజలకు సూచించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ గృహాలు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసాకు సంబందించిన భూముల వివరాల సేకరణ పారదర్శకంగా జరుగాలని ఆమె అధికారులను ఆదేశించారు. పలువురు గ్రామ సభలో వారికి సంబంధించిన సమస్యలను విన్నవించడంతో వారికి కలెక్టర్ అవగాహన కల్పించి శాంతింప చేశారు. ఎవరు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోలేదు. మాకు ప్రభుత్వ పథకాలు వస్తాయా రావో అని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఎట్టకేలకు గ్రామ సభ అట్టహాసంగా ప్రారంభమై ఎంపికకు సంబందించిన విషయాలను అధికారుల ద్వారా స్వీకరించారు. ఈ గ్రామ సభ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ సంద్యారాణి, జడ్పిసీఈవో రాంరెడ్డి, మండల ప్రత్యేకాధికారి గోవిందరాజన్, ఐబి డీఈ రవి, స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహామూర్తి, మండల పంచాయతీ అధికారి రవి, ఐబి ఏఈ పవిత్ర, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రభావతి, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాట తప్పని మడుమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మాట తప్పని మడుమ తిప్పని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి దొంతి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఎక్కడా లేనివిధంగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తుందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తుండటంతో ఇందిరమ్మ రాజ్యం కళ సహకారం జరుగుతుందని గ్రహించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని దీనికి నిదర్శనమే ఈ నాడు పార్టీలో చేరికలు అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకోవడం తన బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నీల శ్రీధర్‌రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్‌గౌడ్, వైనాల అశోక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, నాయకులు, డ్యాగల కృష్ణ, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్, నాయకులు మాసంపెల్లి అఖిల్, వడ్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటివి

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. పథకాల జాబితాలో పేరు లేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు విడుతల వారిగా అర్హులైన పేదలకు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో వలుసలు నివారించడానికి నిరుపేదలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రతి నెలకు వెయ్యి రూపాయలు ఇస్తూ సంవత్సరానికి 12వేలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా ఇస్తూ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. రేషన్ కార్డులు గత ప్రభుత్వంలో అందక అవస్థలు పడ్డారని, ప్రజా ప్రభుత్వంలో ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏసీపీ కిరణ్‌కుమార్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి సంగీతలక్ష్మి, ఎంపిడివో డా.లెక్కల అరుందతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ఆర్ఐ రాంబాబు, ఏఈవో వైజయంతి తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతాయి

## - జిల్లా కలెక్టర్ సత్యశారద

నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులందరికి అందిస్తామని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకమంగా ప్రారంభమైన గ్రామ సభల్లో భాగంగా గురువారం పట్టణంలోని సర్వాపురం ముదిరాజ్‌కాలనీ ఆరో వార్డులో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులు పరిశీలించిన అనంతరం నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తామన్నారు. సర్వేతో పాటు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందన్నారు. అర్హులైన వారందరు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ గ్రామ సభలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పిసీఈవో రాంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ జోనా, ఎంపిడివో శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# వాగ్వివాదాల నడుమ కొనసాగిన గ్రామ సభ

చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలు, అర్హుల ఎంపిక విషయంలో అధికారుల సాక్షిగా గ్రామ సభల్లో వాగ్వివాదం నెలకొన్న సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలపై అర్హుల ఎంపిక కోసం చెన్నారావుపేట, శంకరంతండా, సూర్యపేటతండా, లింగగిరి, ధర్మతండా, తిమ్మరాయినిపహాడ్ గ్రామాల్లో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. కాగా మండల కేంద్రంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇండ్ల పథకాలు అర్హులకు అందలేదని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు లేవనెత్తారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అర్హులైన వారి పేర్లు కాకుండా భూమి ఉన్న వారి పేర్లు కాకుండా చేర్చాలంటూ వారు అధికారులను నిలదీశారు. ఇదే క్రమంలో అక్కడే ఉన్న అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆరోపణలు తిప్పి కొట్టారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు గాని ఇండ్లు గాని ఇవ్వలేదన్నారు. అలాంటి వారికి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనల మేరకు గ్రామ సభలు జరుగుతున్నాయని అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. ఇరువురి మధ్య కొంత సేపు పరస్పరం వాగ్వివారం నెలకొడంతో సభ నిర్వహణకు ఆటంకం ఏర్పడింది. అర్హులైన వారి జాబితాను సభలో చదవాలంటే కొందరు కోరారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న పోలీసులు సభ నిర్వాహణకు ఆటంకం కలిగించిద్దని, నిబంధనలను పాటించాలని ఇరువురిని శాంతింప చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణంలో జాబితాను సందర్శించారు. కాగా జాబితాలో పేరు లేని వారు అర్హులై ఉంటే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతరం ప్రక్రియ కావున ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకూడదని సభలో అధికారులు పేర్కొన్నారు. అనంతరం గ్రామ సభలు తొలిరోజు ముగిసాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డా.బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, ఏపీవో అరుణతో పాటు ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.







# అర్హులందరికీ సంక్షేమ పథకాల అందజేత

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



*చిట్యాల, జనవరి 21 ప్రభాతవార్త:*

ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండలంలోని చల్లగరిగ గ్రామంలో ఎంపీడీవో అధ్యక్షతన ప్రజా పాలన గ్రామ సభను మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ లన్నింటిని అమలు చేస్తుందని చెప్పారు. జనవరి 26 నుండి మరో నాలుగు పథకాల అమలుకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ప్రధానంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయనున్నట్లు పునరుద్ఘాటించారు. రైతు భరోసా కింద సాగు భూములకు మినహా గుట్టలకు, అడవులకు ఇవ్వబోమని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాగులో లేని భూములకు రూ 21 వేలకోట్ల రూపాయలను చెల్లించి, నిదుర దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపించారు. గత పది ఏళ్లలో బి ఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు జారీ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో అల్లుడు బిడ్డ వస్తే అత్తవారిళ్లల్లో ఎలా ఉంటారని హాస్యస్పద వ్యాఖ్యలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూములు నిర్మించకుండా దాటవేశారని మండిపడ్డారు. భూములు లేని నిరుపేదలైన కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ వెయ్యి చొప్పున ఏడాదికి రూ 12 వేలు చెల్లించి ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. తొలివిడతలో ఇండ్లు లేని, గుడిసెలు వేసుకున్న వారికి ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇళ్ళ ను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అనర్హుల పేర్లు జాబితాలో ఉంటే ఫిర్యాదులు చేయాలని అన్నారు. అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకుంటే తిరిగి దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజా పాలన నిరంతర ప్రక్రియజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ . ప్రజాపాలన దరఖాస్తుల వ్యవస్థ నేటితో ముగిసేది కాదని, నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారుల ఎన్నిక కోసం గ్రామస్థాయిలో క్షేత్ర పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 64 గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం నివేశన స్థలాలు ఉన్న లబ్ధిదారులు 4228 మంది, నివేశన స్థలాలు లేనివారు 853 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు జనవరి 26న నాలుగు రకాల సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. దరఖాస్తులు చేయనివారు ఎవరైనా ఉంటే ఎంపీడీవో కార్యాలయాల్లో ఉన్న ప్రజా పాలన కౌంటర్లో దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు. చల్లగారిగ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభ సజావుగా సాగగా, చిట్యాల మండల కేంద్రంలో జరిగిన గ్రామసభ లో కొంతమంది మహిళలు తమకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు లేవని, అనార్హుల పేర్లు ఉన్నాయని ఆరోపిస్తూ, అధికారుల తీరుపై మండిపడ్డా రు. పేర్లు రానివారు తిరిగి దరఖాస్తులు చేసుకుంటే పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. దీంతో సమస్య సద్దుమణిగింది. సమావేశంలో డి డబ్ల్యు ఓ చిన్నయ్య, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తాసిల్దార్ హేమ, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కృష్ణయ్య, చిట్యాల చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మైనింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*కోల్ బెల్ట్, జనవరి 20, ప్రభాతవార్త*

మైనింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని ఐఎన్టియుసి భూపాల్ పల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి కోరారు. సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలిచైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం భూపాల్ పల్లి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి అధ్యక్షతన భూపాల్ పల్లి మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జిగా గడిపే చక్రపాణికి నియమక పత్రాన్ని అందచేసిన ఐ ఎన్ టి యు సి యూనియన్ మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జి తిరుపతి రాజ్ , జనరల్ సెక్రటరీ మారేపల్లి బాబూ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ వారు కార్మికుల మరియు మైనింగ్ స్టాఫ్ శ్రేయస్సు కొరకు మరియు యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగా బుచ్చయ్య , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ అండెం రఘుపతి రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోపాల్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి, సెంట్రల్ సెక్రటరీ మమ్మద్ అలీమ్, సెంట్రల్ సెక్రెటరీ భరత్ కుమార్ సెంట్రల్ సెక్రెటరీ నరెడ్ల సంపత్, బ్రాంచ్ కార్యదర్శులు బొడ్డు అశోక్, శంకర్ మరియు పిట్ సెక్రటరీలు మరియు మైనిస్టాఫ్ సోదరులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## ఐదు నెలల్లో గణపురం మహిళా సమాఖ్య భవనం నిర్మిస్తాం

## రూ.50 లక్షల నిధులు కేటాయిస్తాం

## సోలార్ ప్లాంట్ల నిర్మాణాల్లో మహిళా సంఘాలకు ప్రాధాన్యత

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*గణపురం జనవరి 21 ప్రభాత వార్త*

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐదు నెలల్లో గణపురం మహిళా సమాఖ్య భవనం నిర్మిస్తామని రూ.50 లక్షల నిధులు కేటాయించి అన్ని హంగులతో నిర్మిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం స్వర్ణ భారతి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో ఉన్నారని అందులో భాగంగా సోలార్ ప్లాంట్లను నిర్మించనున్నారని వాటి నిర్మాణంలో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని మహిళా సమాఖ్య భవనాన్ని రూ.50 లక్షల నిధులు కేటాయించి ఐదు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ గోవిందరావు, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్మ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్,ఎండి చోటే మియా, దూడపాక శంకర్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్,ముత్యాల రాజయ్య, వడ్లకొండ నారాయణ,మోట పోతుల శివ శంకర్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, స్వర్ణ భారతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆడప విజయ,ఉపాధ్యక్షురాలు మామిడి సారలక్ష్మి, కార్యదర్శి బండ్ల కళావతి సహాయ కార్యదర్శిరేణుక, సీసీ లు ఇమామ్, ఇంకేషావలి బాబా, శకుంతల తదితరులు పాల్గొన్నారు.




# డిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ.

*చిట్యాల, జనవరి 21 ప్రభాతవార్త :*




మండల కేంద్రంలోని స్థానిక హై స్కూల్ లో డిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ లను ఆ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కార్యకర్త లు తిరుపతి రెడ్డి, వెంకట్రాం నరసయ్య, సుధాకర్, శంకర్, సిరాజుద్దీన్ ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఏ లు, మెరుగైన పిఆర్సిల ను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవోను రద్దు చేయడంలో డి టి ఎఫ్ శాఖ కీలకంగా పనిచేసినట్లు చెప్పారు. ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, డిటిఎఫ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు

## కారు నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు

## ఎంజీఎం ఆస్పత్రికి తరలింపు

*గణపురం జనవరి 21 ప్రభాత వార్త*

గణపురం మండలంలోని చెల్పూర్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి చెందిన గండికోట అఖిల్ తాను నడుపుతున్న కారు అతివేగంగా వెళ్లి రోడ్డుపై నిలిపి ఉన్న లారీ ని ఎదురుగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా అఖిల్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి 108కు సమాచారం ఇవ్వడంతో ఈఎంటి రాజేందర్ పైలట్ ఎండి రషీద్ ఫాషా లు గాయపడ్డ అఖిల్ ను భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం కి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హులనే ఎంపిక చేయాలి సంక్షేమ పథకాల అమలులో అక్రమాలకు పాల్పడొద్దు

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*రేగొండ, జనవరి 21 ప్రభాతవార్త :*



సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ఎంపిక చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గోరి కొత్తపల్లి మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీకి ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విశారణ చేశారని, అట్టి జాబితాను ఫైనల్ చేయుటకు ప్రజల అభిప్రాయాల సేకరణకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల మధ్య ఎంపిక జరగాలని అన్నారు. గూడు లేని నిరుపేదలకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, నాయకులు పత్తి ప్రభాకర్, పున్నం రవి, సుదరబోయిన ఓం ప్రకాష్, పట్టం శంకర్, క్రాంతి, ప్రభాకర్, రమేష్, కుమారస్వామి, చందు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ రూరల్,జనవరి21,(ప్రభాతవార్త):



ప్రజలకు ఎలాంటి అపోహలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని సంద్రల్లగూడెం, బలరాంతండ గ్రామ పంచాయతీల్లో జరిగే ప్రజాపాలన గ్రామసభలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో విడుదల చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారుల బృందాలు ప్రజల నుండి సేకరిస్తూ నమోదు చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. అర్హులై ఉండి పేరు రాకపోతే మళ్లీ ధరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికి పథకాల అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టర్ వెంట జెడ్పిసీఈవో పురుషోత్తం, అధికారులు ఉన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

### -ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,జనవరి21,(ప్రభాతవార్త):



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్‌ల ఆధ్వర్యంలో 2.49లక్షల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రామచంద్రాపురం గ్రామానికి చెందిన తొట్టి సోమలక్ష్మి, కొత్తపేట గ్రామపంచాయతీ ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన పెండ్యాల సామ్రాజ్యం రూ.60వేలు, బిసికాలనీకి చెందిన ముత్తశెట్టి తిరుపతయ్య రూ.60వేలు, రామాలయం సెంటర్‌కు చెందిన భారతమ్మకు రూ.50వేలు, అల్లిగూడెం గ్రామానికి చెందిన పాయం సమ్మక్క రూ.22వేలు, కుటుంబ నర్సింహరావు 26,500/-, మాడే సీతారాములు 23వేలు, కొత్తతండా ధర్మకు రూ.18వేల చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. సొసైటి డైరెక్టర్ మెరుపుల శ్రీను, వెంకటపతి, బొమ్మకంటి రాంబాబు, బోడ సాయికృష్ణ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

మహబూబాబాద్,జనవరి21,(ప్రభాతవార్త):

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని పానిని విద్యాలయంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన జాగ్రత్తలపై మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.సాయిచరణ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలుపాటించాలని, జీబ్రాక్రాసింగ్‌లను వినియోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను అనుసరించాలని, వాహనాలను ఓవర్‌టేక్ చెయెద్దని, సీటుబెల్టు పెట్టుకోవాలని, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని తదితర నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నిబంధనలపై జనవరి 1 నుండి 31వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం

### -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

మహబూబాబాద్,జనవరి21,(ప్రభాతవార్త):



అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డు జమాండ్లపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్‌కార్డుల జారి నిరంతర ప్రక్రియ అని 40లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో 6లక్షల రేషన్ కార్డులను కట్‌చేశారని అన్నారు. కొత్త రేషన్‌కార్డు ఇవ్వడంతో పాటు ప్రతి సభ్యునికి 6కిలోల సన్నబియ్యం అందజేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు, వ్యవసాయ యోగ్యమైన భూములకు యెడాదికి ఎకరాకు రూ.12వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సొంతస్థలం కలిగి ఉన్న ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నారు. పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్,జనవరి21,(ప్రభాతవార్త):



అనునిత్యం విధుల్లో ఉండే పోలీసులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. మంగళవారం యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025ను ఎస్పి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు వున్న క్రీడల్లో రాణిస్తున్న పోలీసులు ఇతర క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలువాలన్నారు. నేటి నుండి మూడు రోజుల పాటు నూతన పోలీస్ మైదానంలో నిర్వహించే క్రీడల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు త్వరలో రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం పెరుగడంతో పాటు పని ఒత్తిళ్లను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు తిరుపతిరావు, కృష్ణకిషోర్, శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, మోహన్, శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్సైలు, ఎస్సైలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ గమనాన్ని మార్చిన వైతాళికుడు లెనిన్

కురవి,జనవరి21,(ప్రభాతవార్త):



అసమానతలు లేని సమాజ నిర్మాణాన్ని ఆచరణలో చూపించి నవ ప్రపంచానికి మార్గనిర్దేశ్యం చేసిన మహా వైతాళికుడు లెనిన్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం లెనిన్ శత వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, రాజన్న, బాలకృష్ణ, రమేష్, వెంకన్న, రామ్మూర్తి, రవి, వెంకన్న, గురువయ్య, సారయ్య, ఉప్పలయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికి రేషన్‌కార్డులు

### -ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,జనవరి21,(ప్రభాతవార్త):



బయ్యారం మండలంలో అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మండలంలోని నామాలపాడు గ్రామపంచాయతీ పరిధిలో కార్యదర్శి సంగీత ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికి ఆందోళన వద్దని, ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని ఇందిరమ్మ రాజ్యంలో అందరికి ఫలాలు అందుతాయన్నారు. తెలంగాణ గత ప్రభుత్వ పాలనలో అర్హులైన వారికి రేషన్‌కార్డులు ఇవ్వకుండా ప్రజలను నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రజాప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. మండలంలోని కస్తూరినగరం, కొత్తగూడెం, వెంకటాపురం, ఇసుకమేది, కోయగూడెం, మిర్యాలపెంట, నారాయణపురం పంచాయతీల్లో రేషన్‌కార్డుల మంజూరి కొరకు అధికారులు గ్రామసభలను పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌నాయక్, తహశీల్దారు విజయ, ఎంపిడిఓ విజయలక్ష్మీ, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ప్రవీణ్‌నాయక్, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, వెంకటపతి, దైవాదినం, ఎంపిటి చంద్రమోహన్, స్వామి, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జేకేఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల వితరణ

బయ్యారం,జనవరి21,(ప్రభాతవార్త):



మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు మంగళవారం జెకెఎల్ ఫౌండేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి భూక్య సంధ్య, యాకయ్య, ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పదొవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్‌ను అందజేసినట్లు మండల విద్యాధికారి దేవేంద్రచారి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదొవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామసహాయం శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, టీచర్లు వనజ, గాయత్రి, విజయలక్ష్మి, పల్లవి, సునిత, నాగలక్ష్మి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన గ్రామసభల ధరఖాస్తుల ప్రక్రియ

కురవి,జనవరి21,(ప్రభాతవార్త):

మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంతో పాటు పలు గ్రామాల్లో గ్రామసభల ద్వారా ధరఖాస్తుల ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుకై లబ్ధిదారులు ధరఖాస్తులను అందజేశారు. గతంలో ఉన్న రేషన్‌కార్డును తొలగించి కొత్త రేషన్‌కార్డు మంజూరు చేయాలని, ఇల్లు లేని వారు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అర్హతగల ప్రజలు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సునిల్‌కుమార్, ఎంపిడిఓ వీరబాబు, ఆర్.ఐ రవి, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# లబ్దిదారులకే సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

నెల్లికుదురు,జనవరి 21, ప్రభాతవార్త

అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం ప్రవేశపెడ్తున్న సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల మఖ్యోద్దేశ్యమని ఎంపిఓ పద్మ అన్నారు.ప్రభుత్వం జనవరి 26ను పురస్కరించుకుని ప్రవేశపెట్టబోతున్న నాలుగు సంక్షేమపథకాలపై ప్రజలకు తెలియ చేసెందుకుగాను మంగళవారం గ్రామాల వారిగా నిర్వహిస్తున్న ప్రజాపాలన..గ్రామసభలు మండల కేంద్రం నెల్లికుదురు మండలంలోని కాచికల్, ఆలేరు, హేమ్లాతండ, మునిగలవీడులతోపాటు నాడు నెల్లికుదురు మండలంలో కొనసాగి, నేడు ఇనుగుర్తి మండలంలో కొనసాగుతున్న చిన్నముప్పారం, లక్ష్మిపురం, చిన్ననాగారంలతో కలిపి 8



గ్రామపంచాయతీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లికుదురు గ్రామసభలో ఎంపిఓ మాట్లాడుతూ....ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న వారిగా లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాల్లో ఎంపికైన లబ్దిదారుల జాబితాలను ఈ సభా వేదికద్వార చదివి వినిపిస్తామని, ఇందులో రానటువంటి వారు ఎవ్వరైనా ఉంటే ఇప్పటికి ధరఖాస్తు చేసుకొవచ్చునని అందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అనంతరం గ్రామంలో వివిధ సంక్షేమ పథకాలకు అర్హులుగా ప్రభుత్వం అందచేసిన జాబితాను గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్, ఏఈఓ వల్లంల ప్రవీణ్‌లు అయా చదవి వినిపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతోపాటు గ్రామప్రజలు, నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రసాబాసగా మారిన ప్రజాపాలన గ్రామసభ

ఇనుగుర్తి,జనవరి 21, ప్రభాతవార్త



మండలంలోని చిన్నముప్పారం, కోమటిపల్లి, లక్ష్మిపురం, అయ్యగారిపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వం అమలు చేసులు చేస్తున్న కొత్త పథకాలకు అర్హులను ఎంపిక చేసెందుకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు ఎంపికలో అయా గ్రామాల సభల్లో అధికారులు జాబితాలను చదివి వినిపించారు. కాగ కోమటిపల్లి గ్రామ సభలో రసాభాసగా కొనసాగింది. ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారులు ఇంటి వద్ద కూర్చోని సర్వే చేశారని పారదర్శకంగా జరుగలేదని, ఇంటికి తాళాలు వేసిన భూస్వాములకు, మృతి చెందిన చెరుకు సంజీవ, మంకు యాకమ్మ, అలివేలమ్మ పేర్లమీద కూడ ఇందిరమ్మ లబ్దిదారులుగా గ్రామ సభలో వారి పేర్లు చదువడంతో వారు ఏవిదంగా సర్వే చేశారో అర్దం అవుతుందని, ప్రభుత్వాని చెడ్డపేరు తెచ్చె విదంగా అధికారులు కుట్రగా చేశారని మండల పార్టీ అద్యక్షులు కూరెల్లీ సతీష్ అరోపించారు. ఇకనైనా వారి పద్దతి మార్చుకోవాలని అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి ప్రభుత్వానికి, ప్రజలకు మేలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి, డిటి రవి, ఎచ్ఎం జ్యోతి, అర్ఐ నర్సింహారావు, రావుల మల్లేషం, కామినేని సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, కాలేరు శివాజీ, పలు గ్రామాల కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

తొర్రూరు,జనవరి 21,ప్రభాతవార్త

గుడుంబా తయారు చేసిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి సిఐ ఆర్.ప్రవీణ్ అన్నారు. తొర్రూరు ఎక్సైజ్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు పలు ప్రాంతాలలో ఈనెల 17 నుండి 21 వరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 23 కేసులు నమోదు చేసి 29 మందిని అరెస్టు చేవారు. 150 లీటర్ల నాటు సారాయి, 2900 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 5 వాహనాలను స్వాధీనం చేసుకుని 39 మంది వ్యక్తులను వివిధ మండలాల తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ సారా తయారీకి వినియోగించే బెల్లం ఇతర మూడు పదార్థాల క్రయవిక్రయాలు రవాణా జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతూన్నమని, గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం. రవళి రెడ్డి తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

తొర్రూరు,జనవరి 21,ప్రభాతవార్త



పాలకుర్తి నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు రాంపల్లి రవి, చాంబర్ ఆఫ్‌కామర్స్ మాజీ అధ్యక్షుడు రేవూరి నర్సయ్య, బత్తిని లింగమ్మ అంబేద్కర్ నగర్ డ్రైవర్ బిక్షపతి, డబ్బ నర్సయ్య లతో పాటు మండలంలోని పోలేపల్లి, మడిపల్లి కంటయపాలెం గ్రామాలలో పలువురు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వారి కటుంబానికి అందే విధంగా కృషి చేస్తామాన్నరు. పార్టీ బలోపేతం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పనిచేయాలని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, వాసుదేవా రెడ్డి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, జలకం శ్రీనివాస్, వెంకటాచారి, తూనం శ్రావణ్ కుమార్, ప్రసాద్ రెడ్డి, దవేందర్ రెడ్డి, బిక్షం గౌడ్, మహేందర్, వెన్నెం సోమిరెడ్డి, నాగిరెడ్డి, వెంకన్న, చిదిరాల రవి, ప్రవీణ్, గిరిధర్, రమేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులు ఉపసంహరించాలి

తొర్రూరు,జనవరి 21,ప్రభాతవార్త

ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షలు మురళీకృష్ణ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రబుత్వం విద్యాశాఖ జిల్లా కలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాలు అసంబద్ధంగా ఉన్నాయని ప్రభుత్వ బడులలో ఉన్న విద్యార్థులు వెళ్లిపోయేలా ప్రభుత్వం దోధం చేస్తుందని ఆ ఉత్తర్వులను తక్షణమే ఉంచుకోవాలని టీఎస్‌యుటిఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో పది మంది పిలల్ల వరకు ఒకరు 11 నుండి 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే అవకాశం ఉండదని విద్యార్థుల తల్లిదండ్డ్రులు కూడా విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంటుందని దాంతో వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపే అవకాశం ఉండదని అన్నారు. ప్రైవేటు కార్పోరేటు విద్యను ప్రోత్సహించే ఉద్ధేశంతో తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే పునరాలోచించి ప్రభుత్వ బడుల విద్యను బలోపేతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. రఫీ, రంజిత్, రాయలు, యాకయ్య పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ రాష్ట్రస్థాయి క్రికెట్‌కు ఆనంద్‌బాబు

తొర్రూరు,జనవరి 21, ప్రభాతవార్త



సహాకార శాఖలో తొర్రూరు సర్కిల్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న తెనాలి అనంద్‌బాబు ఇటీవల మహాబాద్ జిల్లా కేంద్రం ఎన్టిఅర్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఎంప్లాయిస్ జిల్లా అధికారుల క్రికెట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి, ఈ నెల 23,24 తేదిల్లో హైద్రాబాద్ జింకాన గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలో పాల్గొనేందుకు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా అనంద్‌బాబు మాట్లాడుతూ....తనకు క్రికెట్ ఆటలో పాల్గొనడానికి అవకాశం కల్పించిన జిల్లా సహాకార అధికారి ఎన్ వెంకటేశ్వర్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కాగ రాష్ట్రస్థాయి క్రికెట్‌కు ఎంపికైనందుకు పలువురు సహోద్యగులు అభినందిస్తున్నారు.

## కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ

భూపాలపల్లి రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:



భూపాలపల్లి మండలం ఎస్.యం కొత్తపల్లి గ్రామ శివారులోని మంగళవారం సాయంత్రం సోలిపేట తాటి వనం(కల్లు మండువా) వద్ద భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 82 మంది కల్లు గీత కార్మికులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాటమయ్య రక్షణ కిట్లని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గౌడన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో ఆకస్మికంగా ప్రమాదాలు జరిగి చనిపోవడం, శాశ్వత వైకల్యానికి గురి కావడం జరుగుతుందని అన్నారు . ఇది గమనించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దృష్టి సారించి, వారి భద్రత కొరకు సేఫ్టి కిట్లను తయారు చేయించి వారి కుల దైవం అయిన కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షణ కవచం పేరుతో గౌడన్నలకు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతెలిపారు. ఇందులో ఒక్కో కిట్‌లో మొత్తం ఆరు పరికరాలు ఉంటాయని అన్నారు. తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్, లెగ్ లూప్ వంటివి వేర్వేరుగా ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మరియు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

రేగొండ, జనవరి 21 ప్రభాతవార్త :

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం మండలంలోని ఆర్ జి తండాలో ప్రజా పాలన గ్రామసభ ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై మాట్లాడారు. ఈనెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత కార్డులు, ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి అందరికీ వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. భూమి లేని వారిని అందరిని గుర్తించాలని అధికారులకు సూచించారు. 26వ తారీకు నుండి రైతులందరికీ రైతు భరోసా అందుతుంది అని అన్నారు. ఈ పథకాలాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని, ఇప్పుడు అందరి వారు ఎవరు నిరాశకు గురి కావద్దని మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్వేత రావు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లి ప్రేమ చనిపోయింది,బంధువులు ఇండ్లలో చేరనేలేదు

**కండ్ల ముందే కొడుకు చనిపోవడంతో మనస్తాపం చెంది తల్లి మృతి**

**పక్షవాతం వచ్చి మంచంలో తల్లి..**

**తనను కాటికి పంపిస్తాడు అనుకునే లోపే ... కొడుకు మృతి**

*కొత్తగూడ జనవరి 21 ప్రభాత వార్త*




మండల కేంద్రంలోని బూరు గుంపు లో కొడుకు దశదిన కర్మ రోజే మృతి చెందిన తల్లి పది రోజుల క్రితం గట్టి నగేష్ మృతి ఆయన దశ దిన కర్మ రోజే మృతి చెందిన తల్లి గట్టి యాకమ్మ రోజుల వ్యవధిలో తల్లి కొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు కొడుకు దశ దిన కర్మలకు వచ్చిన బంధువులు ఇంటికి చేరలేదు తల్లి పక్షవాతం తో బాధపడుతూ .. దేవుడుఎప్పుడు తీసుకువెళ్తాడు అంటూ... కొడుకు కళ్ళ ముందు మృతి చెందడంతో .. మనస్థాపం చెంది మృతి చెందడంతో ఈ సంఘటన గ్రామంలో పలువురిని కంటతడి పెట్టించింది

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

*కొత్తగూడ జనవరి 21 ప్రభాత వార్త*

మండలంలోని గోపాలపురం కు చెందిన ఈసం సుదర్శన్ కు తెలంగాణ



రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు రూ.42 వేల రూపాయల గల చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బానోత్ రూఫ్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాడబోయిన జంపయ్య వైస్ ఎక్స్ ఎంపీపీ, కళ్యాణ్, తదితరులు అందజేశారు.

## సౌండ్‌బాక్స్ బహుకరించిన ఉపాధ్యాయుడు

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు తోడు కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా తమ స్వంత డబ్బు వెచ్చించి కొన్ని ప్రయోగాలు చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలు మొదలు ఉన్నత పాఠశాలల వరకు కూడా కొన్ని చోట్ల ఉపాధ్యాయులు తమ వంతుగా విద్యార్థులకు సహకరిస్తూ విధి నిర్వహణలో తమ అంకితభావాన్ని ప్రదర్శిస్తున్నారు. మండలంలోని గిరిజన గ్రామమైన మచ్చర్ల శివారు బేతంచెర్ల గ్రామ గిరిజన ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ముయ్యబోయిన వెంకన్న కూడా ఈ కోవలోనే తన వంతు సాయంగా నిలిచాడు. తన స్వంత డబ్బులు రూ.7వేలు వెచ్చించి ఖరీదు చేసిన సౌండ్‌బాక్స్‌ను పాఠశాలకు విరాళంగా అందజేసాడు. అంతేకాకుండా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 30 మంది విద్యార్థులకు కూడా టైబెల్టులను కొనిచ్చాడు. ఈమేరకు మంగళవారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేశీరాంనాయక్ చేతుల మీదుగా వాటిని విద్యార్థులకు అందజేసారు. ఇప్పటికే ఈ ఉపాధ్యాయుడు విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్‌లో కూడా శిక్షణ ఇప్పిస్తున్నాడు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం ఈ విధంగా కృషి చేస్తున్న హెచ్‌ఎం వెంకన్నను డిడి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎసిఎంఓ డి రాములు, హెచ్‌ఎం లలితకుమారి, ఎస్‌సిఆర్



ఎ ా ల ు , ఉపాధ్యాయుడు సా ం బ య ్ య పాల్గొన్నారు.

## భాధ్యతలు చేపట్టిన సిఐ

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*



గూడూరు సిఐగా బదిలీపై వచ్చిన జి సూర్యప్రకాష్ మంగళవారం విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ సిఐగా విధులు నిర్వహించిన బాబురావు హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో హైదరాబాద్ నుండి బదిలీపై వచ్చిన సూర్యప్రకాష్ మంగళవారం సాయంత్రం గూడూరులో రిపోర్టు చేసి అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు ఉన్నతాధికారుల ముందు రిపోర్టు చేసారు. సిఐల బదిలీలకు సంబంధించి ఐజిపి కార్యాలయం నుండి సోమవారం ఉత్తర్వులు వెలువడిన విషయం తెలిసిందే.

## మాజీ సర్పంచ్‌కు పరామర్శ

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*



కాలికి గాయమై హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని ఎర్రకుంటతండా తాజా మాజీ సర్పంచ్ రాజశేఖర్‌ను గూడూరు మాజీ జెడ్పీటీసి, తాజా మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం మంగళవారం పరామర్శించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కబడ్డీ క్రీడల ప్రారంభంలో భాగంగా స్వయంగా కబడ్డీ ఆడిన మాజీ సర్పంచ్ ఆటలో గాయపడ్డాడని, ఈ సంఘటనలో అతని కాలికి తీవ్ర గాయం కాగా హైదరాబాద్‌లోని ఓ కార్పోరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని కాసిం తెలిపారు.

## నేడు గూడూరుకు ఎమ్మెల్యే రాక

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ఈనెల 22న గూడూరు మండలంలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. పర్యటనలో భాగంగా ప్రజాపాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని, కొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మండలంలోని గాజులగట్టు గ్రామంలో సబ్‌సెంటర్ భవనానికి కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి భూమిపూజ అనంతరం అక్కడ నిర్వహించే ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొంటారని, ఆ తర్వాత వెంగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతి భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తారని తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం మండలంలోని ఎర్రకుంటతండాలో సిసి రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేసి అనంతరం అక్కడ జరిగే ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొంటారని శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే మండల పర్యటనలో భాగంగా ఆరోజు స్థానిక తహసిల్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేస్తారని తహసిల్దార్ శ్వేత తెలిపారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి, తాజా మాజీ పంచాయతి కోఆప్షన్ సభ్యుడు తాటి ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారికి బియ్యం సాయంగా అందజేసారు. కార్యక్రమంలో ఎండి యాకుబ్‌పాషా, కన్నబోయిన



వెంకన్న, పెసరి శివ, గోపగాని యాదగిరి, హెచ్చు శివకృష్ణ, మండల మల్లేష్, చంటి, రహీం, చందు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్ ఎంపీ డాక్టర్ మృతి

*గంగారం జనవరి 21ప్రబతవా ర్త*

గుండెపోటుతో ఆర్ ఎంపీ డాక్టర్ మద్దెబోయిన రవీందర్ మృతి చెందిన సంఘటన గంగారం మండలంలోని కమారం గ్రామంలో చోటు చేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి రవిందరకు గుండెనొప్పి రావడంతో తో అంబులెన్స్ లో నర్సంపేట హాస్పిటల్ కు తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు అని అన్నారు,రవీందర్ ఆర్ ఎంపీ డాక్టర్ గా పోనుగొండ్ల,కమారం లో ప్రజలకు మంచి వైద్యం అందించేవాడు అని రవీందర్ మృతిని రెండు గ్రామాల ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నామని గ్రామస్థులు రవీందర్ మృతుదేహాన్ని చూసి కన్నీరు మున్నీరు అయ్యారు మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు రవీందర్ మృతి తో రెండు గ్రామలలో విషాదఛాయలు ఆములుకున్నాయ్




## ఇది ప్రజాపాలన కాదు.. రాక్షస పాలన : బీజే పీ

*కొత్తగూడ జనవరి 21 ప్రభాత వార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఇది ప్రజా ప్రాణ కాదు రాక్షస పాలన అని బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి మురళి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కార్యకర్తల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అర్హులైన నిరుపేదలందరికి రేషన్ కార్డులు, పక్కా గృహాలు, రైతుబందు, ఆసరా పెన్షన్లు ఇస్తామని చెప్పి ప్రజాపాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించి ఇన్నాళ్లు సర్వేలతో కాలం గడిపి ఇప్పుడు కేవలం 10 శాతం మాత్రమే లబ్ధిదారులను ఎంపికచేసి అధికుడా కాంగ్రెస్ నాయకులకు మాత్రమే ఇవ్వడం, రానివారు మళ్ళీ అప్లై చేసుకోమనడం నిజంగా ప్రజలను వంచించడమేనని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఈ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పుడు గ్రామాలలో జరుగుతున్న గ్రామసభల్లో బీజేపీ నాయకులు ఎక్కడికక్కడ అధికారులను నిలదీసి ప్రజల పక్షాన నిలబడి అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందేలా చూడాలని, ఈ పథకాలలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉందన్న విషయం ప్రజలకు తెలియచేయాలని అన్నారు. అవసరమైతే పేద ప్రజలకోసం ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరాహారదీక్షకు సైతం సిద్ధం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, చెవ్వ రామచందర్, పిన్నింటి రవీందర్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్

*కొత్తగూడ జనవరి 21 ప్రభాత వార్త*



కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశనీకి ముఖ్య అతిధిగా విచ్చేసిన అభివృద్ధి ప్రధాత ధనసరి సీతక్క పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు కొత్తగూడ కాంగ్రెస్ మండల కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం మేరకు కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నిక సిరిగిరి సురేష్ ను ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నిక ను అమోదించిన మన మంత్రి వర్యులు మంత్రి ధనసరి సీతక్క కు మరియు మండల అధ్యక్షులు వజ్జ సారయ్య. పీసీసీ జనరల్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి,డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూపుసింగ్,డీసీసీ ఉపాధ్యక్షులు వీరనేని వెంకటేశ్వర్రావు,మాజీ జడ్పీటీసీ కారోజు రమేష్, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ లకు కృతజ్ఞతలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరు పేరు ధన్యవాధములు

# పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేదిశగా కృషిచేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఈఏడాది పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్ని మండలాల విద్యాధికారులను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్ని మండలాల ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయోస్తు కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని, స్టడీ అవర్స్‌లో అన్ని సబ్జెక్టులపై పూర్తిస్థాయిలో విద్యార్థులచే సాధన చేయించాలని, ప్రతిరోజూ స్లిప్ టెస్ట్‌లను నిర్వహించాలని, ఏదైనా సబ్జెక్టులో వెనుకబడి ఉండే విద్యార్థులపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి సబ్జెక్టులో వారు రాణించేందుకు అదనపు కృషి చేయాలని, అభ్యాస దీపికను పూర్తిచేయాలని, అందుకు తగ్గట్లు యాక్షన్‌ప్లాన్ ను రూపొందించుకోవాలని, వసతి గృహాల్లోని వార్డెన్‌లు విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే ఫిబ్రవరి 3వ తేదిన అన్ని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు మాక్‌టెస్ట్ నిర్వహిస్తామని, ఉపాధ్యాయులు, విద్యార్థులు నిత్యం బడికి హాజరు కావాలని, సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, ప్రతిరోజూ ఆ హాజరు నివేదికలను సమర్పించాలని స్పష్టం చేశారు. బడిబయట పిల్లలను ఎక్కువ సంఖ్యలో గుర్తించాలని, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, ఆశా (లేదా) ఏఎన్ఎంలతో సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే ఈనెల 25వరకు బాలల సంక్షేమ కమిటీ సమావేశాలను, వార్డు కమిటీ సమావేశాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, ఆయా నివేదికలను ఇవ్వాలన్నారు. అదేవిధంగా పాఠశాలల స్థాయిలో సమావేశాలను (కాంప్లెక్స్ మీటింగ్) ఏర్పాటు చేసి, సబ్జెక్టుల వారీగా వెనుకబడి ఉన్న విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ఏంచేయాలి.. 10/10 సాధించ గల విద్యార్థులు ఎంత మంది.. అనే తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని అందుకు తగినట్లుగా ఎజెండాను రూపొందించుకొని, క్రమబద్ధంగా షెడ్యూల్ తయారు చేసుకోవాలన్నారు. అదే విధంగా ప్రజ్ఞోత్సవ కార్యక్రమంలో భాగంగా ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మండలస్థాయిలో నృత్యమేళా, వ్యాసరచన తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సరైన విధంగా చేపట్టి, విజయవంతం చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతను సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, ప్రతిరోజూ పాఠశాలల్లో ఫాగింగ్ చేయించాలని వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఎంఈఓలు, హెడ్‌మాస్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ న్యాయం చేయడానికే గ్రామ సభలు

## సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ



గణపురం జనవరి 21 ప్రభాత వార్త : అర్హులందరికీ న్యాయం చేయడానికే గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు మంగళవారం మండలంలోని కర్కపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన .. గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీకి ఈ నెల 16 నుండి 20వ వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని సంబంధిత జాబితాను ఖరారు చేసేందుకు ప్రజల అభిప్రాయ సేకరణకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్దిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల. మధ్యలో ఎంపిక జరగాలని నిష్పక్షపాతంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పథకాల అమలులో భాగంగా 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో గ్రామస్థులను ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తున్నామని, రానున్న నాలుగేళ్ల కాలంలో ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు చిన్నయ్య డాక్టర్ కుమారస్వామి తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో యల్ భాస్కర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించండి..

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని, వివిధ వస్తువులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయనీ, ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని సైబర్ నేరగాళ్లు ఆశ చూపుతారని, అలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది ఎస్పి తెలిపారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్దతుల్లో మోసాలకు పాల్పడుతున్నారనీ, సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో, సైబర్ మోసగాళ్ల మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి, మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తున్నారని, మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారనీ, భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారనీ ఎస్పి తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని, ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలని, లేదంటే అమాయక ప్రజల డబ్బులు కొల్లగొడతారనీ, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయమని, గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయని, ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోతారని, ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దనీ, ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరూ వెళ్ళవద్దనీ, సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటనల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపికే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దనీ, మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, గాని జిల్లా సైబర్ సెల్ వాట్సప్ నెంబర్ +918712658154 కు గాని, పోలీసు స్టేషన్లో గాని ఫిర్యాదు చేయాలని ఎస్పి కిరణ్ ఖరే కోరారు.



# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జనవరి 21, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలిసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించ నున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రోటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డిఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన గ్రామ సభల పట్ల కలెక్టర్ హర్షం...

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొదటి రోజు ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మొదటిరోజు గ్రామసభల నిర్వహణ, తదుపరి తేదీల్లో గ్రామసభలు నిర్వహణ తదితర అంశాలపై మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, మున్సిపల్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితర అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పధకాలకు లబ్ధిదారుల ఎంపికకై మొదటి రోజు నిర్వహించిన 72 గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడం పట్ల భాగస్వాములైన యంత్రాంగాన్ని, పాల్గొన్న ప్రజలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగిలిన మూడు రోజులు ఇదే స్పూర్తితో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ముందస్తు రూపొందించిన గ్రామసభల షెడ్యూల్ ప్రకారం పక్కాగా నిర్వహించాలని సూచించారు. గ్రామసభలు ప్రారంభానికి సందేశం చదివి వినిపించాలని ఆదేశించారు. గ్రామసభల్లో అర్హులైన వారి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ గ్రామసభలు నిర్వహణ ద్వారా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి అవకాశం ఉటుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామసభలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఆహ్వానించాలని సూచించారు. గ్రామసభలు నిర్వహణపై ఇక రోజు ముందుగానే టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రతి ఒక్కరికీ తెలియాలని అన్నారు. ప్రతి ఒక్క గ్రామసభ విజయవంతం కావాలని, ప్రజల సమక్షంలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలని ఆయన తెలిపారు. అర్హులు ఎవరూ మిస్ కాకుండా చూడాలని సూచించారు. అలాగే, మొదటి రోజు చూపిన ఉత్సాహంతో తదుపరి రోజులలో కూడా గ్రామసభలు దిగ్విజయంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, డిఆర్డీఓ నరేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గృహనిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.



## వాసవిక్లబ్,వాసవి వనిత నూతన కార్యవర్గం ఎన్నిక

*మరిపెడ,జనవరి21,ప్రభాతవార్త:*



వాసవిక్లబ్ ఉమ్మడి వరంగల్ జిల్లా గవర్నర్ వేమిశెట్టి కిషోర్‌కుమార్ ఇంటర్నేసనల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు మాలే యోగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో 2025సంవత్సరానికి గాను మంగళవారం మరిపెడ మున్సిపాలిటికి చెందిన తల్లాడ చంద్రమోహన్‌ను మరిపెడ వాసవిక్లబ్ అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా గర్రెపల్లి నగేష్, కోశాధికారిగా కటకం కిషోర్, వాసవి క్లబ్,వనితక్లబ్ అధ్యక్షునిగా తల్లాడ స్వర్ణలత, ప్రధాన కార్యదర్శిగా గర్రెపల్లి హరిత, కోశాధికారిగా కటకం స్వాతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన క్లబ్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల నాగేశ్వరరావు, గర్రెపల్లి వెంకన్న, ఉప్పల వెంకన్న, సత్యనారాయణ, కిషోర్, పురుషోత్తం, రామారావు, విజయకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాట్ పరీక్షలో శ్రీచైతన్య టెక్నోస్కూల్ విజయదుందుబి

*మహబూబాబాద్ రూరల్,జనవరి21,ప్రభాతవార్త:*



ఇటీవల విడుదలైన నాలెడ్జ్ అసిస్‌మెంట్ టెస్టులో పట్టణంలోని స్థానిక కృష్ణకాలనీలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్ విద్యార్థిని విద్యార్థులు 64మంది సెలెక్ట్ అయినట్లు స్కూల్ ప్రిన్సిపల్ దాసరి మధు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో జాతీయస్థాయిలో జరిగిన కాట్ పరీక్షలో 240మంది హాజరు అవగా 64మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాదించి జాతీయస్థాయిలో కీర్తిని గడించారన్నారు. ఎనిమిది మంది విద్యార్థులు వెయ్యి పారితోషికంతో పాటు గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం పొందినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎన్నో అద్భుతాలు సృష్టించి తల్లిదండ్రులకు, ఉపాద్యాయులకు పేరు తీసుకరావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణరావు, డీన్ నరేష్, సి ఇంచార్జ్ లక్ష్మినారాయణ, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## దివ్యాంగులు మనోధైర్యంగా జీవించాలి

*మరిపెడ,జనవరి21,ప్రభాతవార్త:*

దివ్యాంగులు మనోధైర్యంగా జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని మరిపెడ సిడిపిఓ యం.ఎల్లమ్మ అన్నారు. మంగళవారం మున్సిపాలిటిలోని ఆడిటోరియంలో జిల్లా స్త్రీ,శిశుసంక్షేమ అధికారిణి ధనమ్మ ఆదేశాల మేరకు అలింకో వారి సహకారంతో దివ్యాంగులకు పరికరాలు అందించడం కొరకు స్క్రీనింగ్ పరీక్షలను డాక్టర్ రాజబాబు నిర్వహించారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలో 175మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికి పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. దివ్యాగులు మనోధైర్యాన్ని కోల్పోకుండా సమాజంలో అందరితో సమానంగా ఆనందంగా జీవితాలను గడుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు అంకిత్, హంస శర్మ, రష్మి, రాజన్‌శెట్టి, అంగన్వాడి సూపర్‌వైజర్‌లు ఉషారాణి, రాజ్యలక్ష్మి, పద్మ, రాణి, శ్రీదేవి, శ్రీలత, కవిత, అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



## అర్హులందరికి సంక్షేమ పథకాలు

### -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

*మహబూబాబాద్ రూరల్,జనవరి21,ప్రభాతవార్త:*



ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పర్వతగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళ సర్వేలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధికారులతో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ నెల 26న లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని వారు ధరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పథకాల కోసం ధరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమిలేని ఉపాధిహామి చేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు అతీతంగా మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ధి ఉత్సవాలను జయప్రదం చేయాలి

*కురవి,జనవరి21,ప్రభాతవార్త:*



ఈ నెల 25న మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో జరిగే సిపిఐ శతాబ్ధి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర్య సంగ్రామంలో పాలుపంచుకొని స్వతంత్ర భారతావనిలో పాలకవర్గాలు అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు నిర్వహించి అనేక హక్కులను సాదించి పేద కార్మిక కర్షక వర్గాల పక్షపాతిగా సైదాంతిక ప్రాతిపదికన పనిచేస్తున్న ఏకైక వందేళ్ల పార్టీ సిపిఐ మాత్రమేనని కొనియాడారు. ఈ సమావేశంలో నల్లు సుధాకర్‌రెడ్డి, నెల్లూరు నాగేశ్వరరావు, కరణం రాజన్న, బాలకృష్ణ, రమేష్, వెంకన్న, సమ్మయ్య, వెంకన్న, రమేష్, రామ్మూర్తి, రవి, నర్సింగం, గురవయ్య, ఉప్పలయ్య, సారయ్య, నాగరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*మరిపెడ,జనవరి21,ప్రభాతవార్త:*

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని జెండాలతండా, వెంకంపాడుతండా, ఎలమంచలితండాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహాలు, కొత్త రేషన్‌కార్డుల గ్రామ సభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఈ నెల 26నుండి సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులకు అందుతాయని తెలిపారు. త్వరలో జరుగబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, నాయకులు రాంలాల్, తదితరులున్నారు.

## గుండంరాజుపల్లి ప్రజాపాలన గ్రామసభలో రసాభస

*చిన్నగూడూరు,జనవరి 21,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభల్లో మొదటి రోజు చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లిలో రసాభసగా జరిగింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేకపోవడంతో గ్రామస్థులు ప్రభుత్వ అధికారులను నిలదీశారు. నిజమైన అర్హులకు పథకాలు అందడం లేదని అనర్హులను ఎంపిక చేశారని గ్రామస్థులు ప్రభుత్వ అధికారులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ప్రభుత్వ అధికారులు మాత్రం ఇది ఫైనల్ లిస్ట్ కాదని, సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని గ్రామసభ ముందు ఉంచామని ఏమైనా చేర్పులు మార్పులు ఉంటే మాకు తెలియజేస్తే చేస్తామని మాన్యువల్‌గా మళ్లీ ధరఖాస్తు చేసుకొని గ్రామపంచాయతీ ముందు ఉన్న కౌంటర్లో ధరఖాస్తు ఇవ్వాలని గ్రామస్థులను కోరారు.

**-రీ సర్వే చేయాలని గ్రామస్థుల ఆందోళన:**

గుండంరాజుపల్లి గ్రామస్థులు ప్రభుత్వ అధికారులు చేపట్టిన సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందలేదని గ్రామస్థులు ఆందోళన చెపట్టారు. ప్రభుత్వ అధికారులు రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులను నిలదీశారు. మేము ఇంకా వెరిఫికేషన్ చేస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలని అధికారులు తెలిపారు. రీ సర్వే కోసం పై అధికారులకు చెబుతామని ఒకవేళ వారు అనుమతి ఇస్తే తిరిగి గ్రామసభ పెట్టడానికి ప్రయత్నం చేస్తామని ప్రభుత్వ అధికారులకు తెలిపారు. రెండు లక్షల వరకు రుణమాఫి కాని 25మంది రైతులు తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ గ్రామసభలో మండల ప్రత్యేక అధికారి భీమానాయక్, తహశీల్దారు మహబూబ్‌అలీ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పగిడిపల్లి, మేఘ్యతండాలో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షునికి ఘనసన్మానం

*పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, జనవరి 21 :*

మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పిండిగ వెంకట్‌ను శ్రీభార్గవ ఆటోమొబైల్స్, మైత్రిహోండా షోరూమ్స్ ఓనర్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. తొలుత పుష్పగుచ్ఛం, జ్ఞాపికలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాసిరెడ్డి విజయ్‌భాస్కర్‌రెడ్డి, మైత్రి గ్రూప్స్ అధినేత వెంకట్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, ఎస్.గణేష్‌రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఎ.అశోక్‌రెడ్డి, జి.అవినాష్‌రెడ్డి, రామిరెడ్డి, శంకర్‌రెడ్డి, పి.అప్పారావు, కె.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

**– నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో**



మణుగూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పిండిగ వెంకట్‌ను మంగళవారం నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో మణుగూరు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ గ్రౌండ్‌లో ఘనంగా సన్మానించారు. తొలుత పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. వాకర్స్ సామా శ్రీనివాసరెడ్డి, ఎన్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, రావులపల్లి రామ్మూర్తి, వడ్డానం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, శ్యామల రామిరెడ్డి, కటకం సతీష్, శంకర్‌రెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, భద్రు, బాంబే వెంకటేశ్వరరావు, గోల్డ్‌షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొండి శ్యామ్‌కుమార్, రాంరెడ్డి, వినీల్, వంగా సంతోష్, ఆర్.సుమన్, ఎ.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాడుధాం లీలిది తీన్మార్ మల్లన్న

*జనవరి 21, ప్రభాతవార్త బాలసముద్రం :*
ఈరోజు హన్మకొండ జిల్లా కేంద్రంలోని హోటల్ అశోక కాన్ఫరెన్స్ హాల్ లో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూర రాంధాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లీలిది తీన్మార్ మల్లన్న, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రొ" కట్టగాని రవీందర్ గౌడ్, ప్రొ " కూరపాటి వెంకట్ నారాయణ పాల్గొని ప్రసంగించారు. లీలిది తీన్మార్ మల్లన్న, మరియు పై నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలు ట్రీ, ట్రీ లను కలుపుకోని 2029 సాధారణ న్నికలలో బీసీ ముఖ్య మంత్రి అయ్యే విధంగా అన్ని కుల సంఘాలు ఐక్యంగా ఉద్యమించి రాజ్యాధికారం సాధించాలని అదిశగా మోకుదెబ్బ నాయకులు కార్యకర్తలు కల్లు గీత వృత్తి రక్షణ తో పాటు బీసీ లకు రాజ్యాధికారం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం ద్వారనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది అన్నారు. అనంతరం మోకుదెబ్బ జాతీయ కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పై నాయకులు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీలిది అభ్యర్థి సుందర్ రాజు యాదవ్, బీసీ నాయకులు భీమగాని యాదగిరి గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూర రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, తెలంగాణ గౌడ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనంతుల కవిత గౌడ్, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల నాయకులు పెరుమాండ్ల శ్రీరాం గౌడ్, తిప్పని రవీందర్ గౌడ్, గిజు రాజు గౌడ్, బొమ్మగాని శ్యాం గౌడ్, పొలాగాని జితేందర్ గౌడ్, గుంటి విద్య సాగర్ లతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని గౌడ కులస్తులు గీత కార్మికులు పాల్గొన్నారు.



# ఆశాల 10 కిలోమీటర్ల పాదయాత్ర

**ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్**

**పాదయాత్రను ప్రారంభించిన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్**

*జనవరి 21, ప్రభాతవార్త సుబేదారి :*
ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ భీమారం నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు పది కిలోమీటర్ల పాదయాత్రను నిర్వహించారు. పాదయాత్రను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ జెండా ఊపి ప్రారంభించారు ఈ పాదయాత్ర భీమారం కాకతీయ యూనివర్సిటీ నయీమ్ నగర్ పబ్లిక్ గార్డెన్ అంబేద్కర్ సెంటర్ నక్కల గుట్ట అదాలత్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు చేరుకుని గంటపాటు కలెక్టరేట్ ఎదుట బయట నుంచి ధర్నా చేశారు. లోపటికి వెళ్లడానికి ప్రయత్నం చేసిన ఆశాలను పోలీసులు అడ్డుకున్నారు ధర్నాలో ఆశాలకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిందాబాద్ ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వారికి ఫిక్స్ వేతనం 18000 ఇస్తామని దానిని అమలు చేయకపోవడం సరైనది కాదని అన్నారు ఫిక్స్ వేతనం కోసం 2024 ఫిబ్రవరి 9న జూలై 30న డిసెంబర్ 10న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తే ఐఎఎస్ లతో కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి సంవత్సరమైనా కాలయాపన చేస్తున్నారు తప్ప ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని ఆయన మండిపడ్డారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనైనా 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం నిర్ణయించి అసెంబ్లీలో తీర్మానం చేయాలని లేకపోతే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ బొట్ల చక్రపాణి మెట్టు రవి ఆశా యూనియన్ సిఐటియు నాయకులు కె. పద్మ, యాకూబీ, రజిత, సూర్య కళ, సంధ్య, ఈ. శోభ, పద్మ, పుతిలీ, సిహెచ్ శ్రీవాణి, రమ, లీల, సుకన్య, శ్రీలత లతో పాటు వందలాదిమంది ఆశాలు పాల్గొన్నారు.




# వరంగల్ రీజియన్ పరిధిలో జాతీయ రోడ్డు భద్రత సదస్సు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న హన్మకొండ ట్రాఫిక్ సిఐ జి. సీతారెడ్డి**

*జనవరి 21, ప్రభాతవార్త బాలసముద్రం :*
వరంగల్ రీజియన్ పరిధిలో జాతీయ రోడ్డు భద్రత సదస్సు ది 01.01.2025 నుండి 31.01.2025 వరకు జరుగుచున్న సందర్భంగా వరంగల్ వన్ డిపో నందు తేదీ 21.01.2025 అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ వన్ డిపోలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ ట్రాఫిక్ సిఐ జి. సీతా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లను ఉద్దేశించి ముఖ్య అతిథి జి సీతా రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ సురక్షిత ప్రయాణానికి చిరునామా అని కాలం కన్నా ప్రాణం విలువైనదని తెలిపారు. గత సంవత్సరం ఇట్టి ప్రమాదాల వల్ల 1,78,000 మంది తమ ప్రాణాలు కోల్పోయారని అందులో 70 13 సంవత్సరాల నుండి 34 వ సంవత్సరం లోపు వారని చెప్పారు. అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల గత సంవత్సరం సుమారుగా 58,000 మంది మరణించారని, అందులో హెల్మెట్ గనుక వాడి ఉంటే సుమారుగా 40000 మంది ప్రాణాలు దక్కేవని తెలిపారు. ఇట్టి ప్రమాదాలలో ఆర్టీసీ వల్ల జరిగే ప్రమాదం శాతం తక్కువగా ఉందని చెప్పారు. క్యాన్సర్ కన్నా ప్రమాదం ఎక్కువ అని తెలిపారు. ఆధునిక పరిజ్ఞానంతో రోడ్లు నిర్మించుకున్న, వాహన వేగం పెంచుకున్న కానీ మానవ తప్పిదాల వలన ఇట్టి ప్రమాదాలు చాలా జరుగుచున్నవని సరైన విశ్రాంతి సరైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. డిప్యూటీ ఆర్ ఎం (ఆపరేషన్) కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ దేశంలో రోడ్డు యాక్సిడెంట్ల వల్ల ప్రతి మూడు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారని ప్రమాదాల వల్ల ఆర్టీసీ వరంగల్ రీజియన్ ఏప్రిల్ 2024 నుండి నవంబర్ వరకు సుమారు 48 కోట్ల నష్టపరిహారం చెల్లించాల్సి వచ్చిందని డ్రైవర్ సురక్షిత డ్రైవింగ్ చేయాలని సూచించారు. డిపో మేనేజర్ వంగల మోహన్ రావు గారు మాట్లాడుతూ ఇన్నర్ రోడ్ల నుండి మెయిన్ రోడ్డుకు వచ్చు జంక్షన్ ల వద్ద డ్రైవర్లు ఇరువైపులా చూసి ఎదుటి వాహనాలను గమనిస్తూ అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని తెలిపినారు వాహనానికి వాహనానికి మధ్య సరైన దూరం పాటించాలని పూర్తి ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని తెలిపినారు. ఆరోగ్యవంతుడైన మనిషికి రియాక్షన్ టైం ఒకటి నుండి రెండు సెకండ్లు పడుతుందని 60 కిలోమీటర్ల వేగంతో పయనించే వాహనం 50 ఫీట్ల దూరం వెళుతుందని తెలిపారు. వరంగల్ 2 డిపో మేనేజర్ శ్రీమతి వెల్లండి జోత్స్న గారు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ వాటిని రోజు మననం చేసుకుంటూ జీరో ఆక్సిడెంట్ డిపోగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టు డిపో మేనేజర్ జ్యోత్స్న, వరంగల్ 1 అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, మరియు సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల కొరకు గ్రామసభ

*వేలేరు జనవరి 21 ప్రభాతవార్త.*
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని ఎంపీపీ ప్రసన్న లక్ష్మి గారు అన్నారు మంగళవారం నాడు వేలేరు మండలంలోని గుండ్ల సాగర్, బండ తండా, మద్దెలగూడెం కన్నారం గొల్ల కృష్ణం పల్లి గ్రామాలలో అమలు చేయనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన కొరకై గ్రామసభలను సజావుగా నిర్వహించడం జరిగింది ఈ సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, ఎమ్మార్వో కొమ్మి, ఎంఈఓ చంద్రమౌళి, విమల, పశువైద్యాధికారి నోముల రణధీర్ రెడ్డి, ఆర్ ఐ సురేందర్, డాక్టర్ నవీన్ కుమార్, ఎస్ ఎస్ సురేష్ ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు అంగన్వాడీ కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# చైన్ స్నాచర్ ను అరగంటలోనే పట్టుకున్న పోలీసులు

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*
హనుమకొండలో గొలుసు దొంగతనం చేసిన నిందితుడిని అరగంటలోనే హనుమకొండ సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. హన్మకొండ పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. హన్మకొండ కుమార్ పల్లికి చెందిన మహిళ మెండి లక్ష్మి ఈ నెల 20న ఉదయం 12:15 గంటల సమయంలో సమీపంలోని కూరగాయల దుకాణం నుంచి ఇంటికి వెళ్తోంది. ఈ క్రమంలో గుర్తుతెలియని దుండగులు వచ్చి ఆమెను ఎత్తుకెళ్లారు. అనంతరం ఆమె ఒంటిపైనున్న 3 తులాల ఓ బంగారు గొలుసు, ఒకటిన్నర తులాలున్న పతకం.. మొత్తం విలువ రూ.3,50,000 విలువైన బంగారు ఆభరణాలను తీసుకుని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన సీసీఎస్ బృందాలు నిందితుడి కోసం గాలించాయి. కేవలం అరగంటలోనే చైన్ స్నాచర్ వినయ కుమార్ ను అదుపులోకి తీసుకున్నట్లు సీసీఎస్ పోలీసులు తెలిపారు. దొంగతనం జరిగిన అరగంటలోనే చైన్ స్నాచార్ ను పట్టుకున్న సిసిఎస్ పోలీసులను ప్రజలు అభినందించారు

# విద్యార్థులకు టై బెల్ట్స్ లు పంపిణీ.....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*
మండల ములోని దామెర గ్రామములో ప్రాథమిక ప్రైమరీ పాఠశాలలో చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం రోజున గోలిపల్లి సందీప్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టై బెల్ట్స్ పంపిణి చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లం సల్మాన్ తెలిపారు ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు సాల్మాన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో క్రమశిక్షణతో కూడుకోగా విద్యార్థుల పట్ల స్వచ్ఛంద సేవ సంస్థలు ముందుకు వచ్చి టై బెల్ట్ లు ఇచ్చినందుకు . సందీప్ కు వారి కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపినట్లు మీడియాకు వివరించారు ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాంబమూర్తి, మల్రి రవికుమార్, సరోజన, పుష్పలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యసంరక్షణలో ఫార్మసీరంగం ముందువరుసలో ఉండాలి

### - కేయూ వీసీ కె.ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కాలేజ్ ఆధ్వర్యంలో మంగళవారం సెనేట్ హాల్‌లో " డ్రగ్ డిస్కవరీ ఇన్నోవేషన్స్ అండ్ డెవలప్మెంట్ 2025 " అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ కార్యశాలకు ముఖ్యఅతిథిగా కేయూ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాపరెడ్డి హాజరై మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో ఫార్మసీరంగం ముందు వరుసలో ఉండాలని తెలిపారు. మానవ జీవనంలో ఔషధాలు ప్రధానభూమిక పోషిస్తాయని, నవకల్పనలలో నిబద్ధత ఉండాలని, పరిశోధనల ద్వారా ఔషధాల పనితీరు పెరిగేవిధంగా ఉండాలని అన్నారు. దక్షిణ భారతదేశంలో బెస్ట్ ఫార్మసీ కళాశాలగా పేరుపొంది, ప్రపంచవ్యాప్తంగా పూర్వ విద్యార్థులు కలిగిన కాలేజీగా ఫార్మసీ కాలేజ్ ఉండడం గర్వకారణమని, గోల్డెన్ జూబ్లీ సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. వక్తలు చెప్పిన విజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని కోరారు. మరొక అతిథి అమెరికా సంయుక్త రాష్ట్రాలకు చెందిన డాక్టర్ సాంబరెడ్డి న్యూ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్మెంట్ అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి మల్లారెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ ప్రసాద్, ఫార్మసీ డీన్ ఆచార్య గాదె సమ్మయ్య ఆచార్య కృష్ణవేణి ఆచార్య నరసింహారెడ్డి ఆచార్య నాగరాజు ఆచార్య స్వరూప ఆచార్య షాహిదా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## ఆర్ట్సుకళాశాల ఉద్యోగి ఐలయ్య కుటుంబానికి ఆర్థికసాయం!

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :*

ఆర్ట్సు అండ్ సైన్స్ కళాశాలలో ల్యాబ్ స్టోర్ కీపర్‌గా పనిచేసే నర్మేట ఐలయ్య ఇటీవల మృతి చెందారు. ఈసందర్భంగా ఐలయ్య కుటుంబ సభ్యులకు కళాశాలలోని అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది రూ.57వేలు



ఆర్థిక సాయం చేశారు. అనంతరం మంగళవారం కళాశాలలో బోధ నేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం బాండును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబంలో కుటుంబ పెద్ద మృతి చెందితే ఆకుటుంబం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుందని, అయితే ధైర్యంగా ఉంటూ పిల్లలకు పెద్ద చదువులు చదువుపించి మంచి ప్రయోజకులు చేయాలని ఆమె కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది సంఘం అధ్యక్షులు రాజు, అధ్యాపకులు డాక్టర్ సదాశివ్, డాక్టర్ ప్రవీణ్, కళాశాల లైబ్రేరియన్ నరసయ్య ఐలయ్య కుటుంబసభ్యులు, కళాశాల ఉద్యోగస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈసిఈ విభాగంలో ఆసిమ్ ఇక్బాల్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల సహాయ ఆచార్యులు మహమ్మద్ ఆసిమ్ ఇక్బాల్‌కు అన్నమలై యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్‌ను ప్రధానం చేసింది డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ " కాఫ్ స్పీచ్ సిగ్నల్ అనాలసిస్ యూజింగ్ హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ అండ్ డీప్ లర్నింగ్ టెక్నిక్స్ ఫర్ రియల్ టైం ఆస్తమా డిసీస్ డిటెక్షన్ అప్లికేషన్ అనే అంశంపై డాక్టర్ దేవరాజన్, కోగైడ్ డాక్టర్ సహిద్ ముస్తాక్ అహ్మద్‌ల పర్యవేక్షణలో తన సిద్ధాంత గ్రంథాన్ని పూర్తి చేశారు. డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ కు కేయూ ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి, రిజిస్టార్ ఆచార్య పి. మల్లారెడ్డితో పాటు బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



## కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్‌లో రజినికి డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ విభాగ పరిశోధకురాలు జన్నురజనికి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ జన్ను రజని వర్కింగ్ అఫ్ నాన్‌లైఫ్ ఇన్సురెన్సు కంపెనీస్ – ఎస్టడీ అఫ్ నేషనల్ ఇన్సురన్సు కంపెనీ లిమిటెడ్" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ఎం.సత్యవతి పర్యవేక్షణలో పూర్తీ చేశారు. మండిబజర్, వరంగల్ కు చెందినా డాక్టర్ జన్నురజని ప్రస్తుతం ఖమ్మం గురుకుల డిగ్రీకాలేజీ కామర్స్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ జన్ను రజని ని అభినందించారు.



## ఏసియన్ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు కృష్ణవేణి ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ విభాగ పరిశోధక విద్యార్థిని ఎం. కృష్ణవేణి (దివ్యంగురాలు) ఈ సంవత్సరం మార్చినెల 28నుంచి 30మధ్య, కంబోడియలో జరుగు 1ఫస్ట్ ఏసియన్ పారా త్రోబాల్ చాంపియన్‌షిప్" కు ఎంపిక అయినట్టు విశ్వవిద్యాలయం డిఫరెంట్లీ ఎబ్లేడ్ సెల్ సంచాలకులు డాక్టర్ ఎ.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి, ఎం. కృష్ణవేణి ని అభినందించారు.




## కేయూ డాక్టరేట్ అసోసియేషన్ కొత్త కమిటీ ఎన్నిక

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్డీ పూర్తయిన అభ్యర్థులు అందరూ, కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ (కెయుడీఏ)కొత్త కమిటీని మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ పాలమాకుల కొమురయ్య, డాక్టర్ మందా వీరాస్వామి, డాక్టర్ సురాసి కృష్ణ.కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ చైర్మన్ గా డాక్టర్ తీగల ప్రేమ్ సుందర్‌ను ఎన్నుకోవడం జరిగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ వడ్డేపల్లి మధు, ప్రెసిడెంట్‌గా డాక్టర్ సూత్రపు అనిల్, కన్వీనర్‌గా డాక్టర్ మద్దిరాల మోహన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ పంతగాని చంద్రావు, జనరల్ సెక్రటరీగా డాక్టర్ ఆరూరి రంజిత్‌కుమార్, సెక్రటరీగా డాక్టర్ ధర్మారపు నాగన్న, కో కన్వీనర్ డాక్టర్ లాపాక సురేష్, ట్రెజరర్‌గా డాక్టర్ భూక్య వెంకట్, సోషల్ మీడియా ఇన్చార్జిగా డాక్టర్ కందకట్ల శ్రావణ్, డాక్టర్ బండి సంపత్‌కుమార్. కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ మురావత్ రాజన్న, డాక్టర్ బోడ వీరన్న, డాక్టర్ గంధసిరి రవీందర్ గౌడ్, డాక్టర్ పాశం శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ గందేక్రాంతి కుమార్, డాక్టర్ వంగా మల్లేష్ గౌడ్ ఎన్నికయ్యారు.



## కార్మికుల బిల్లులు విడుదల చేయాలి

*కేసముద్రం, జనవరి 21, ప్రభాతవార్త*

కార్మిక సంక్షేమ బోర్డు నుండి భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులకు రావాల్సిన బకాయి బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని




ఎఐసిటియు జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న డిమాండ్ చేసారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలానికి చెందిన కార్మికుల మ్యారేజ్, డెలివరి, డెత్ క్లెయిమ్స్‌కు సంబంధించి 8 నెలలుగా చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని, దీని వల్ల కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ చెల్లింపులకు కాలయాపన చేయడం సరైనది కాదన్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని లేని తీరుకు లబ్దిదారుల పక్షాన ఎఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ సమావేశంలో బొల్లోజు రామ్మోహనచారి, ధారావత్ రమేష్, వేల్పుల వెంకన్న పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### - ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి వినయ్‌కృష్ణారెడ్డి

*రఘునాథపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :*

ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికి అందుతాయని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేకాధికారి వినయ్‌కృష్ణారెడ్డి




అన్నారు. మంగళవారం మండలంలోని గోవర్ధనగిరిలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 26నుంచి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు అమలు కానున్నాయన్నారు. జాబితాలో పేర్లులేని వారు ఆందోళనకు గురికావొద్దని, అర్హులు ఉంటే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్ఐ శరత్చంద్ర వివిధ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పల్లా పరామర్శ

*బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :*

మండలంలోనినారాయణపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు కాళ్ళరవి తండ్రి రామయ్య, అలాగే ఇటికలపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు జెరిపోతుల అంజయ్య తల్లి బాలసిద్దవ్వ మరణించగా విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లారాజేశ్వర్ రెడ్డి వారి వారి ఇళ్లకు వెళ్లి మృతిచెందిన రామయ్య, బాలసిద్దవ్వల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గీత కార్మికుడి కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ చేయూత

**రఘునాథపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :**
మండలకేంద్రానికి చెందిన గీతకార్మికుడు మల్కాపురం మహేందర్ గౌడ్ (42) తాటిచెట్టుపై నుంచి కిందపడి మృతిచెందిన విషయం విదితమే.. సమాచారం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో పేదరికానికి చెందిన బాధిత కుటుంబానికి రూ.20వేల



ఆర్థికసాయం అందజేసి దాతృత్వం చాటింది. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య, కెఎన్ఆర్ స్థానిక వాలంటీర్లు. నాతిగణేష్, బొడిగె అంజయ్యలు గౌడ సంఘాల నాయకులతో రఘునాథపల్లికి చేరుకొని మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడసానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కుటుంబ పెద్దదిక్కు కొల్పోయిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కౌండిన్య అసోసియేషన్‌కు గౌడసంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కల్లెపు శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, బాల్నెరాజయ్య, కుర్రరాజు, పుల్లరవి, గైనిశ్రీనివాస్, మల్కాపురం లక్ష్మయ్యగౌడ్, సమ్మయ్య, లక్ష్మీనారాయణ, దుబ్బాక నాగేష్, మల్కాపురం శ్రీకాంత్, ఎర్రోళ్ల యాదగిరి, బైరగోని బాబు తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ ఐటీఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలకేంద్రములో ఉన్న ప్రైవేట్ వికాస్ ఐటిఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండలకార్యదర్శి దండుగుల మురళికృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మండలకమిటీ ఆధ్వర్యంలో వికాస్ ఐటిఐ కళాశాలను సందర్శన చేస్తే కళాశాల ఒక్కవిద్యార్థి లేరని



యాజమాన్యం అడుగుతే వేరే కళాశాలలో ఉన్నారని సరి లేని సమాధానం చెప్పారన్నారు. అదే విధంగా విద్యార్థులు లేకుండా లెక్చరర్ మాత్రం ఎందుకు ఉన్నారో అర్ధం కావడంలేదని, దాదాపుగా 120 మంది విద్యార్థులు హాజరు పట్టిక ఏర్పాటు చేశారని అన్నారు. విద్యారులను మోసం చేస్తూ సర్టిఫికెట్లు అమ్ముతున్నారని ఈసందర్భంగా వారు ఆరోపించారు. దీనిపై జిల్లా ఉన్నతధికారులు సందర్శన చేసి కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అల్వాల నిఖిల్ కుమార్, అఖిల్, నందు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైస్‌మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాఉపాధ్యక్షులుగా దిలీప్‌రెడ్డి

**రఘునాథపల్లి, జనవరి 21 ప్రభాతవార్త :**



రఘునాథ్‌పల్లి మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన పిఎంఆర్ రైస్‌మిల్లుకు చెందిన పెండ్లి దిలీప్‌రెడ్డిని జనగామ జిల్లా రైస్‌మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మంగళవారం ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెండ్లి దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి

**బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :**
అర్హులందరికి సంక్షేమ పథకాలు ఇవ్వాలని బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్ డిమాండ్‌చేశారు. ఆత్మీయ, రైతు భరోసా, రేషన్ కార్డు పేరుతోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు నాలుగు గ్యారంటీల పథకాలను ముందుకు తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



ఇంతకుముందు ఆరుగ్యారెంటీలు అని, రుణమాఫీకానీ రైతులు ఇంక ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నారన్నారు. టిఆర్ఎస్ పాలన నుండి పది సంవత్సరాలు గడిచిన రేషన్ కార్డు అందని దంపతులు వేలల్లో ఉన్నారని, అప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఊరికి రెండు మూడు ఇచ్చి ఓట్లను ప్రలోభ పెట్టి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందు జరగబోయే ఎలక్షన్‌కు సర్వేలో ప్రతి కుటుంబ సభ్యుడు లబ్ధిదారుడు 6గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో సమానం చూడాల్సిన ప్రజాసమస్యలను అధికారులు కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు వినుకుంటూ ఉంటున్నారు. అలాగే ప్రజలందరూ ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసిన కానీ మిగతావారు ఎందుకు మళ్ళీ దరఖాస్తులు ఇవ్వడం ఎందుకని ఎక్కడ తప్పిదం జరిగిందో అధికారులకు తెలియదా అని అన్నారు. ఇలా ప్రజలందరూ చాలామంది అయోమయ పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రతి నిరుపేదకు అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి అని డిమాండ్ చేశారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడోత్సవ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**జనగామటౌన్, జనవరి 21 ప్రభాతవార్త :**
అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఆధ్వర్యంలో జనగామలోని పలు కళాశాలలో క్రీడోత్సవ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి మాట్లాడుతూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో, మండ



లకేంద్రాలలో విద్యార్థులతో క్రీడాలు నిర్వహించాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులంతా ఒకప్పటిలా మైదానంలోకి వచ్చి ఆటలాడడం మరిచిపోయారని, విద్యార్థులు, యవత మత్తుకు బానిసలై వారి జీవితాలను వారికి తెలియకుండా నాశనం చేసుకుంటున్నారన్నారు. అందుకే విద్యార్థులను మళ్ళీ మైదానంలోకి దింపి వారిలోని ప్రతిభను బయట పెట్టేందుకు ఈ కార్యక్రమం మంచి అవకాశంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ యొక్క క్రీడోత్సవానికి జిల్లా స్పోర్ట్స్ ఇంచార్జ్ గా గుంటుపల్లి కార్తీక్ నియమించామన్నారు. గుంటుపల్లి కార్తీక్ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని కళాశాలలు, పాఠశాల విద్యార్థులు వారిలోని ప్రతిభను చాటేందుకు వారికొచ్చిన ఆటను ఆడి విద్యార్థి పరిషత్ నుండి ఇచ్చే ట్రోఫీని అందుకోవాలన్నారు. పోటీలలో క్రికెట్ కబడ్డీ వాలీబాల్ ఆటలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివార్ల మహేందర్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందుతాయి

**తరిగొప్పుల, జనవరి 21 ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రజలకు అందించే నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికి అందుతాయని మండల తహసీల్దార్ నాగేశ్వరచరి అన్నారు. మంగళవారం మండలంలోని అంకుశపూర్, అక్కరాజుపల్లి, అబ్దుల్ నాగారం,జాలుబాయ్ తండా తదితర గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు అమలు కానున్నాయన్నారు. జాబితాలో పేర్లు లేని వారు ఆందోళనకు గురి కావొద్దని, అర్హులు ఉంటే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామసభ లో అధికారులు,కార్యదర్శులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ పోరాటాలు

### –సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్

**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కరమే దిశగా సిపిఐ అలుపెరగని పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ అన్నారు. మంగళవారం నెహ్రూనగర్ శాంతినగర్ సిపిఐ శాఖ సమావేశం సందర్భంగా




సిపిఐ సీనియర్ నాయకులు అన్నారం వీరస్వామి ఎర్రజెండాను ఎగురవేసి అనంతరం ఇల్లందుల సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీకి 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్నదని ప్రజా సమస్యలే పరిష్కారమని దున్నే వానికే భూమి కావాలని భూస్వామ్య పెట్టుబడి దారి విధానాలు పోవాలని కూడు గుడ్డ నీడ గూడు కోసం అనేక ఉద్యమాలు చేసి పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర సిపిఐదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇందిరమ్మ భరోసా క్రింద ఉపాధి కూలీలకు 12వేలు అందించాలని ఉపాధికూలీ కార్డు ప్రతి ఒక్కరికి వర్తింప చేయాలని ఆరోగ్యశ్రీకి ఇవ్వవలసిన హాస్పిటల్ బకాయిలన్నీ వెంటనే చెల్లించి ఆరోగ్యశ్రీ అమలయ్యే విధంగా చూడాలన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్

**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలన్నింటిని ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని నర్సంపేట మార్కెట్ కమిటి కమీషనర్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లక్నెపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన వారందరు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి పథకాలు అందిస్తామన్నారు. నేటి నుంచి జరిగే గ్రామ సభలలో అర్హులందరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ గ్రామ సభలలో స్థానిక ఆర్డీవో ఉమారాణి, మండల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి, ఎంపిడివో శ్రీనివాసరావు, ఏఈవో డి.సంధ్య, డిప కట్టయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.






## పాఠశాల వ్యాను డ్రైవర్ల పరామర్శ

చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధిత కుటుంబాన్ని పాఠశాల వ్యాను డ్రైవర్లు బుదవారం పరామర్శించారు. ప్రైవేటు, పాఠశాలల బస్సు



యూనియన్ మండల అధ్యక్షుడు లక్క రాజు తల్లి కమలమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు స్థానిక ప్రైవేటు సిద్దార్థ గురుకులం బస్సు డ్రైవర్లు మిత్రున్ని పరామర్శించి తమవంతు సహాయంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి పాశం మల్లికార్జున్, వేల్పుల స్వామి, బాదావత్ రమేష్, మంచాల రఘు, నన్నెబోయిన అనిల్, అజ్మీర ప్రశాంత్, బొమ్మిడి స్వామి, వీరేందర్, అనిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలో అక్రమంగా సాగుతున్న గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్



అధికారులు విస్తృత దాడులు చేపట్టారు. అందిన సమాచారం మేరకు మండలంలోని జీడిగడ్డతండాలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అక్రమంగా నిల్వ చేసిన పది లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకొని 1100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అనంతరం ఇందుకు బాధ్యులైన మోహన్, సరిత అనే ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్‌రెడ్డి తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ శార్వాణి, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులను విడుదల చేయాలి

నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ నిధులలో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులకు పంచాయతీ కార్యదర్శులు ఖర్చు చేసిన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య స్థానిక పోస్టు ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్టుతో జిల్లా కలెక్టర్‌కు లేఖ పంపారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో వాటి ఉప గ్రామాలకు సంబందించి డంపింగ్ యార్డుల నిర్వాహణ చెత్తను తొలగించేందుకు ఏర్పాట్లకు సంబంధించిన కార్యక్రమాలకు పంచాయతీ కార్యదర్శులు అప్పు చేసి ఖర్చు చేశారని దీంతో పంచాయతీ కార్యదర్శుల జీవనం దుర్భరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే ఈ సమస్యపై స్పందించి ప్రభుత్వం ద్వారా పెండింగ్‌లో ఉన్న పంచాయతీ నిధులను విడుదల చేయడంతో పాటు గ్రామ కార్యదర్శులను ఆదుకోవాలన్నారు. ఇంటిపన్నుల వసూలు ద్వారా వచ్చిన డబ్బులను సైతం పంచాయతీ కార్యదర్శులు క్రమం తప్పకుండా ఎస్టీవోలో జమ చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా నిధులను విడుదల చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు. వీరి వెంట వెంకటేష్, కిషోర్, నాగయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.



## విజేతలకు బహుమతి ప్రధానం

నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త

స్వామివివేకనంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆ మహానుభావుడి జీవిత చరిత్రపై తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి




బట్టు సాంబయ్య అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ ముప్పు కృష్ణ విజేతలైన విద్యార్థులకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ స్వామివివేకనంద యువతకు స్ఫూర్తి అని ఆయన ఆశయ సాధన ఆయన ముందు చూపును నేటి యువతతో పాటు విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. వ్యాసరచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందించిన బట్టు సాంబయ్యను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కార్తిక్, కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారి సునిత, ఉపాధ్యాయ సిబ్బంది విజేతలైన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి వెళ్లిన బాలున్ని కుటుంబ సభ్యులకు అప్పగింత

నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త

కుటుంబ సభ్యులు మందలించారని మనస్తాపం చెందిన ఓ బాలుడు ఇంటి నుండి పారిపోయి నల్లబెల్లి మండల కేంద్రానికి చేరుకోవడంతో ఆ బాలున్ని చేరదీసి పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఘటన నల్లబెల్లి మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆల్వాల శ్రీను రమా దంపతులకు ఒక కూతురు కుమారుడు ఉన్నారు. కుమారుడు అలవాల ప్రభుకిరణ్ పదవ తరగతి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో ఈ



బాలుడు మంచిగా చదువుకొని తల్లిదండ్రి సోదరి మందలించడంతో మనస్తాపం చెందిన బాలుడు ఇంట్లో నుండి సోమవారం ఉదయం పారిపోయి అక్కడక్కడ తిరుగుతూ నల్లబెల్లి మండల కేంద్రానికి చేరుకున్నాడు. తన వద్దనున్న డబ్బులు అయిపోవడంతో పలువురిని డబ్బుల కోసం యాచించాడు. ఇది గమనించిన నల్లబెల్లి గ్రామస్తులు ఈ బాలుడు అనుమానస్పదంగా కనిపిస్తున్నాడని నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన గంగిశెట్టి నాగభూషణం అనే వ్యక్తికి తెలియజేయడంతో ఆ బాలుడిని చేరదీసి నాగభూషన్ బాలుడి వద్ద ఉన్న ఆధార్‌కార్డును ఆదారంగా చేసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న బాలుడు తల్లి అల్వాల రమా బాలుడి సోదరి పిన్ని, బాబాయి సోమవారం అర్ధరాత్రి సుమారు పదిన్నర గంటలకు నల్లబెల్లి మండల కేంద్రానికి చేరుకోవడంతో స్థానిక పోలీసు స్టేషన్ ద్వారా స్థానిక ఎస్ఐ వి.గోవర్దన్ సూచన మేరకు హెడ్‌కానిస్టేబుల్ చంద్రయ్య సిబ్బంది ఆధ్వర్యంలో బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు బాలుడిని అప్పగించారు. ఇంట్లో నుండి పారిపోయిన బాలుడిని చేరదీసి కుటుంబ సభ్యులకు అప్పగించడంతో ఎస్ఐ గోవర్ధన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పలువురు నాగభూషన్‌ను అభినందించారు.

## జాతీయ స్థాయి జిమ్నాస్టిక్‌కు దేశాయిపల్లి విద్యార్థిని ఎంపిక

దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త

జాతీయ స్థాయి జిమ్నాస్టిక్‌కు దేశాయిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని కందికొండ దేవకి ఎంపికైనట్లు హనుమకొండ జిల్లా క్రీడల యువజన అధికారి గుగులోతు అశోక్‌కుమార్ తెలిపారు. దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన రెజ్లింగ్ కోచ్ కందికొండ రాజు(చింటు) కుమార్తె దేవకి హనుమకొండ ప్రాంతీయ క్రీడా వసతి గృహంలో శిక్షణ పొంది ఈ నెల 11న హైదరాబాద్‌లోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థినిని పలువురు అభినందించారు.

## వాగ్వివాదాల మధ్య కొనసాగిన గ్రామ సభ

ఖానాపురం, జనవరి 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లపై నిర్వహించిన గ్రామ సభల్లో మండల కేంద్రంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల వాగ్వివాదాల మధ్య గ్రామ సభలు కొనసాగాయి. మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో బుదరావుపేట అశోక్‌నగర్, మంగళవారిపేట



గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలే కాకుండా గ్రామ సమస్యల పై కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తహసీల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికి పథకాలు అందడం లేదని అర్హులకు కాకుండా నామమాత్రంగా గ్రామ సభలు నిర్వహించి అర్హులైన సభ్యులకు అన్యాయం చేస్తున్నారని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నామని దీనిని రాజకీయం చేయవద్దని ఇది ప్రభుత్వ కార్యక్రమం అని మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు సమాచారం ఇచ్చారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో దాదాపుగా 900మంది జాబ్ కార్డులు కలిగి ఉండి కేవలం 66మందికే ఈ పథకం వర్తింప చేస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి అన్యయం జరుగదా అని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించడంతో వాగ్వివాదం జరిగింది. కాంగ్రెస్ నాయకులు 9 సంవత్సరాల నుండి మీరు అధికారులు ఉండి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తామని చెప్పి ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం పెరగడంతో ఎస్ఐ రఘుపతి తహసీల్దార్ కిరణ్‌కుమార్ ఇరు వర్గాలకు నచ్చచెప్పి అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఏదైనా లీస్టులో లేని అర్హులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా మేము చూస్తామన్నారు. అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## దుగ్గొండి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కేంద్రబృందం

దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త

దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృందం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం ప్రతినిధి డా.నవర్‌కుమార్ ఆసుపత్రిలో సేవలు ఎలా అందిస్తున్నారని, ప్రజలకు వైద్యం ఏవిధంగా చేస్తున్నారు, రోజుకు ఆసుపత్రికి ఎంత మందికి ఓపీ సేవలు అందిస్తున్నారని, చిన్న పిల్లలకు టీకాలు, టీబీపేషెంట్లకు ఏవిధంగా సేవలందిస్తున్నారని గ్రామాల్లో పల్లె దావఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య సేవలు ఎలా అందుతున్నాయి. గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు ఎలా సేవలు అందిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను, ఓపీ రిజిస్టర్‌ను, స్టాక్ రిజిస్టర్‌ను, ఫార్మసిస్టు గదిని ప్రసవాల గదిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం రాజ్‌కుమార్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్, డా.వీవో.పద్మశ్రీ, డా.కిరణ్‌రాజ్, డా.రాకేష్, డా. భరత్‌కుమార్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పీహెచ్ఎన్ మనోజ, సిహెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

